జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరి వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H NL. 18
సంపుటి 59 సంచిక 14
8-4-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

ఎడగారు పెట్టకండి- వెతలు పడకండి!

నెల్లూరు రైతాంగానికి, ముఖ్యంగా ఫిల్టర్ పాయింట్ల క్రింద ఎ.పి.ఎస్.ఇ.బి. సాగుచేసే రైతాంగానికి అశనిపాతంవంటి వార్త ఇది. ఇప్పుడు ఎడగారు రైతులేకాదు, ఫిల్టర్ పాయింట్ల ఆధారంగా ముందుగా మెట్ట గొలుసుగా పోసి పెట్టుకొనేవారికి; నిమ్మ, మామిడి, అరటి, చెరకు, కూరగాయ తోటలను పిమ్పుసెట్ మోటార్ల ఆధారంగా సాగు చేసే రైతులకుకూడా పిడుగులాంటి వార్త.

విద్యుచ్ఛక్తిశాఖ నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీరుగారి ప్రకటనలోని ఖరారైన మాటలు ఇవి:

"వ్యవసాయ పంపుసెట్లకు పవర్ సరఫరా 10-4-88 తేది నుండి గణనీయంగా తగ్గించుటకు నిర్ణయించినట్లు, వ్యవసాయదారులను తరువాత పంటలను వేయవద్దని లేదా కనీసం సాగునకుపంపు సెట్లు ఉపయోగం అవసరంలేని పంటలను ఎంచుకోవలసిందిగా రైతులను విద్యుచ్ఛక్తి బోర్డు కోరుతున్నట్లు నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజనీరు తెలియచేశారు".

'తెలుగు సమాచారం'గా పేరు మార్చుకున్న వీరి సంబంధశాఖ ద్వారా జారీ అయిన ప్రకటన ఇది.

ఆ ప్రకటనలో విద్యుచ్ఛక్తి కొరతకు

> నెల్లూరు రైతాంగానికి అశనిపాతం వంటి వార్త

కారణాలుకూడా వివరించబడ్డాయి. నాలుగేళ్ళనుండి వర్షాలు లేక హైడల్ రిజర్వాయర్లు నిండక హైడల్ విద్యుదుత్పత్తి తగ్గిపోయినందువల్ల ఈ పరిస్థితి ఏర్పడిందట. గతంలో వర్షాలు తక్కువై, హైడల్ పవర్ ఉత్పత్తి తక్కువైన సంవత్సరాలు లేవా? ఎప్పుడైనా ఇంత దారుణమైన విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిందా? వర్షాలు తక్కువై, రిజర్వాయర్లు నిండకపోవడం నిజమేకావచ్చు. కాని కొరతకు అసలు కారణం విద్యుచ్ఛక్తి పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం; వాటికి నిధులు కోత పెట్టడం; [illegible] ఈ దుస్థితికి కారణం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి రాకముందు పొరుగు రాష్ట్రాలకు ఇవ్వగలిగినంత అదనపు విద్యుదుత్పత్తి కలిగివుండిన మన రాష్ట్రం ఈనాడు పరిశ్రమలకేకాదు, వ్యవసాయ పంపుసెట్లకే కాదు, ఇంటి దీపానికి సైతం విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేని దౌర్భాగ్యస్థితికి చేరుకున్నదంటే తెలుగుదేశం ప్రభుత్వం [illegible] కారణమంటారు; పరి[illegible]

—కొరవ 7 వ పేజీలో

ముఖ్యమంత్రి ఇంటినుంచి బంగారు, డబ్బు తెచ్చిందా ఇందుకూరుపేట యువతి?

ముఖ్యమంత్రి ఇంట్లో చోరీ జరిగిందా? అందులో ఇందుకూరుపేటకు చెందిన ఒక యువతి ప్రమేయముందా? ఎక్కడో హైదరాబాదులో, [illegible] పోలీసు కాపలాలోవుండే ముఖ్యమంత్రి గృహ సముదాయాలనుండి ఒక యువతి చోరీచేయగలిగిందంటే నమ్మడం కష్టం. కాని హైదరాబాదు, నెల్లూరు పోలీసులు రెండు నెలల నుండి ఈ విషయమై ప్రాణాలు పిడికిట్లో పెట్టుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎస్.పి. వంటి ఉన్నతాధికారులే స్వయంగా రంగంలోకి దిగివిచారిస్తున్నారు.

ఇందుకూరుపేటకు చెందిన రహమత్ ఉన్నీసా బేగం (22) అనేయువతి ఐదారేళ్ళనుండి ముఖ్యమంత్రి కుమారుడు సాయికృష్ణ ఇంట్లో పనిమనిషిగా వుందట. ఇటీవల అక్కడ పనిమానుకొని తిరిగి వచ్చేసిందట. వస్తూవస్తూ పెద్దమొత్తంలో బంగారు డబ్బు తెచ్చుకున్నదట. దానితో ఇందుకూరుపేటలో రెండున్నర ఎకరాల మాగాణి కొన్నదట. కొంతకాలం ఈ విషయంలో ఎటువంటి గడబిడలు జరుగలేదు. [illegible] పేచీవల్లనో, మరేకారణమో తెలియదుకాని, రహమత్ ఉన్నీసా తండ్రి [illegible] ఎన్టీరామారావుకు ఆరోపణలతో ఉత్తరం వ్రాశాడట. అందులో, [illegible]

> 'జమీన్ రైతు' పరిశోధన

[illegible] డబ్బు బంగారు తెచ్చిందని వ్రాశాడట. అంతే ఇక చెరగానె హైదరాబాదునుండి ఉన్నతస్థాయి పోలీసు అధికారులు ఆగమేఘాలమీద వచ్చి వాలిపోయారు. రహమత్ ఉన్నీసాను, ఆమె [illegible] ఆంధ్రాబ్యాంకులో దాచుకున్న 10 సవర్ల నగలనుమొత్తం తీసుకొని హైదరాబాదుకు వెళ్ళారట. ఆయన అక్కడ సాయికృష్ణగాని, ఆయన భార్య మాధవిగాని

—కొరవ 7 వ పేజీలో

ఏ మంత్రికి మూడుతుందో?

(హైదరాబాద్ వ్యవహారాంతం)

[illegible]

> పద్మనాభం పోకతో
> పలువురు మంత్రులకు
> పదవీగండం ఏర్పడింది!

[illegible]

—కొరవ 10వ పేజీలో

పినాకిని తీరం

ఇది ప్రజాభిప్రాయం కాదు!

[illegible] ... 144 ... [illegible]

... అందువల్ల సర్‌పంచ్ ఎన్నిక అయ్యాక ... [illegible]

—కొరవ 10 వ పేజీలో

[illegible]

మధ్యతరగతి వారికి?

తెలుగుదేశం ప్రభుత్వ ప్రోత్సాహం కిలో రెండు రూపాయల బియ్యంలో వుంది. అందువల్ల ఇతర ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని బలి పెట్టి అయినా రాష్ట్ర ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుంది. న్యాయంగా ఆలోచిస్తే, ఆ బియ్యం ఎవరికి చేరాలో వారికి చేరుతుందే అభ్యంతరం లేదు. కాని ఆ చౌకబియ్యాన్ని పేదవారికంటే దళారులే ఎక్కువగా భోంచేస్తున్నారనిపిస్తుంది. గ్రామాలలోని చౌకడిపోల ద్వారా పంపకమయ్యే బియ్యం ఒక్కటే కాదు, పామోలిన్ ఆయిల్ చక్కెర వగైరా నిత్యావసర వస్తువులు కూడా పూర్తిగా సద్వినియోగం కావటంలేదు.

ఈ డిపోలకు సంబంధించి అంతా అయోమయం, అవినీతే. కార్డుల సంఖ్య మొదలు, పంపకం వరకు దగాగానే వుంది. అంతా దగా అనటం మా వుద్దేశ్యం కాదు; కాని సగమైనా పేదవారికి అందుతున్నాయా అనేది మా సందేహం. సాధారణంగా ఏ కార్డుకూ ఇరవై ఐదు కిలోల బియ్యం అందవు. ఐదో పదో కిలోలు తీసుకుంటారు; మిగ్గిపోతే డీలరు అయిపోయ్యాయి పొమ్మంటాడు; కార్డులో మాత్రం ఇరవై ఐదు కిలోలు ఇచ్చినట్లు నమోదై పోయివుంటుంది. చక్కెర పేదవాళ్ళందరికీ అవసరం లేదు; అందువల్ల అందులో కొంత పెద్దవారికి చెందితే, కొంత డీలరు స్వంత అమ్మకానికి మిగులుతుంది. ఆయిల్ గిరాకీ తెలిసిందే; డీలరుకు మంచిలాభం చేకూర్చేది అదే. ఫోటో పద్ధతులు పెట్టినా, ఎన్ని పకడ్బందీ విధానాలు అవలంబించినా దొంగకార్డులు వుండనే వున్నాయి. ఏ వున్నతాధికారి అయినా హఠాత్తుగా ఒక డీలరు అంగడిమీదనో, ఇంటిమీదనో దాడిచేస్తే ఇటువంటి దొంగకార్డులు ఎన్నైనా బయట పడవచ్చు.

అవినీతికి, అక్రమ పంపకానికి కేవలం డీలర్లనే నిందించలేము. వారూ ఎంతోమంది అధికార్లను, అనధికార్లను సంతృప్తి పరచాలి; వారి అనుగ్రహాన్ని సంపాదించుకోవాలి. అందువల్ల పంపకం నమోదులలో, కార్డుల సంఖ్యలో, వస్తువుల దుర్వినియోగంలో ఎన్ని లోపాలున్నా అన్నీ సర్దుకొనిపోతాయి. లెక్కలు సరిచూచి సంతకాలు పెట్టవలసిన వారందరూ డీలర్ల అవినీతిలో ఏదో ఒక రూపంలో ఎంతో కొంత భాగస్వాములు కాబట్టి తుయ్‌కయ్ మనకుండా అంతా సజావుగా జరిగి పోతున్నట్టు సంతకాలు పెట్టేస్తారు. ఈ అక్రమాలకు ప్రత్యక్ష సాక్షులైన ప్రజలు నిస్సహాయులు కాబట్టి గొణుక్కొని సణుక్కొని వూరు కుండిపోతారు. నెల్లూరువంటి పట్టణంలోకూడా చౌకడిపోలు సరిగా సంతృప్తికరంగా పనిజేయడంలేదంటే ఇక మారుమూల పల్లెల సంగతి అనుకోవడం ఎందుకు?

పేదవారికి పూర్తిగా అందని ఈ కిలో రెండు రూపాయల బియ్యం పథకానికి కష్టకాలం దాపురించినట్లుంది. ఈ సంవత్సరం పంపకానికి సరిపొయ్యే బియ్యం ప్రభుత్వం సేకరించగలిగేట్లులేదు. విద్యుచ్ఛక్తి కొరతకారణంగా రైస్‌మిల్లులుపనిచేయనందువల్ల ప్రభుత్వం ఎంత బలాత్కరించినా ససేమిరా పొమ్మంటున్నారు. పైగా మద్దతు ధరకు కూడా దొరికేట్లులేదు. ఎక్కువ ధర పెట్టి అయినా కొనాలి; లేకుంటే కిలో బియ్యం ధర నైనా పెంచాల. మొత్తానికి తెలుగుదేశం ప్రభుత్వ పాలింపమీదకు వచ్చివుంది ఈ సమస్య. అయితే పరిష్కారమార్గం కూడా ప్రభుత్వానికి కొత్తకాదనుకోండి. చెప్పాపెట్టాకుండా, కాలయాపనద్వారానో, మరొక మార్గానో డిపోల పంపకానికి బియ్యంకోటాలో కోత పెట్టేస్తుంది; ఇరవై ఐదన్నది, పదో పన్నెండో ఇవ్వడంద్వారాను; చపుణాలకు సరఫరాచేసి, పల్లెలకు మిగించడం ద్వారాను పథకం కొనసాగిస్తున్నామనిపించుకోవచ్చు. యథాప్రకారం ప్రచారానికి వుపయోగించుకోవచ్చు.

కాని మేము ప్రాయోరంచేది మధ్యతరగతి ప్రజలు, ముఖ్యంగా వేతనజీవుల దుస్థితినిగూర్చి. కిలో బియ్యం ఐదు రూపాయలు పెట్టి కొనలేక, తినం దాంక, సంసారం గడపలేక వారు సతమతమై పోతున్నారు. హైదరాబాదులో అటువంటివారికికూడా ప్రభుత్వం సబ్సిడీ ధరకు మంచిబియ్యం పంపకమయ్యే ఏర్పాటు చేసింది. అటువంటి సౌకర్యాన్ని అన్ని పట్టణాలకు విస్తరింపచేయవలసిందిగా కోరుతున్నాము. కేవలం ఓట్లదృష్టితోనే కాకుండా మానవతాదృష్టితో మధ్యతరగతివారి దురవస్థనుకూడా గమనించవలసిందిగా కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వమే కాదు, కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విషయంలో శ్రద్ధ వహించాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

పిజి సెంటర్ గగనకుసుమమేనా?

నెల్లూరుకు పి.జి. సెంటరు కావాలన్న కోర్కె గగనకుసుమంగానే మిగిలిపో తున్నది; విద్యార్థులు, పౌరులు ఎంత మొత్తుకున్నా రాజకీయనాయకులుగాని, జిల్లా అధికార్లుగాని పట్టించుకోవడమే లేదు. ఎన్ని విజ్ఞప్తులు, ఎన్ని ఆందోళనలు చేసినా, చెవిటివానిముందు శంఖం వూదినట్లేవుంది. నెల్లూరులో నానాటికి పెరుగుతున్నవి ఎ. సి. థియేటర్లు, బార్‌లు, రెస్టారెంట్‌లు మాత్రమే. విద్యావిషయకంగా ఇతర చిన్న చిన్న పట్టణాలతో పోల్చిచూస్తేసున సింహపురి ఎంత ఆ ఖ్యాతి నిన్నంగా వున్నారో చెప్పలేము. పి.జి. సెంటరేకాదు; ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు కూడా నెల్లూరుకు అల్పావశ్యకం. రాజకీయ నాయకులకు పదవీ, గెలుపులతోనే సరిపోతున్నది. ప్రజాసమస్యలు వారి చెవికెక్కడం లేదు. కనీసం వచ్చే విద్యాసంవత్సరం నుండిఅయినా నెల్లూరులో పి.జి. సెంటరు ప్రారంభించాలి.

నెల్లూరు -ఒక విద్యార్థి

> **గమనిక**
>
> 1-4-1988 ఉగాది ప్రత్యేక సంచిక వెలువరించిన కారణంగా 8-4-1988 సంచిక ప్రచురించ లేదు. కావున ఈ వారం 60 పేజ్య క్రితం ఈ వారం విశేషాలు లేవు. పాఠకులు గమనించ ప్రార్థన.

భూకంపం వివరాలుకావాలి

మొన్న 22 తేది వేకువన నెల్లూరీయులను భయభ్రాంతులను చేసిన భూకంపం గురించి శాస్త్రజ్ఞులు, ప్రభుత్వంవారు వివరాలు ప్రకటించాలి. అసలే వరదలు, తుఫానులతో దిక్కుతప్పిపోయివున్న నెల్లూరు జిల్లాకు ఇది గోరుచుట్టుమీద రోకటిపోటు వలె వుంది. ప్రతిఏటా క్రమం తప్పకుండా తుఫానులు ఈ జిల్లామీదనే విరుచుకు పడుతుండడానికి కారణాలేమిటో వాతావరణ పరిశోధకులు ఇప్పటికీ కనుక్కోలేదు. పైగా ఇప్పుడు భూకంపం; దీనికి కారణం ఏమిటి? షార్ కేంద్రం, సోమశిల ప్రాజెక్టువంటివాటికి ముమ్ముందు భూకంపాలవల్ల నష్టంకలిగే ప్రమాదం వుందా? వెంటనే శాస్త్రవేత్తలను పిలిపించి పరిశోధనలు జరిపించాలి.

నెల్లూరు -భట్టారం పట్టాభిరామయ్య

ఎంత అపకాశవాదం

బి జె పీయులు ఒకవైపు ఎన్టీఆర్ అవివేక రాజకీయ ధోరణిని విమర్శిస్తూనే, మరొకవైపు అవినీతితో కుళ్ళిపోయిన తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాయడం వచ్చి అపకాశవాదంకాక మరేమిటి? నిర్మాణాత్మక వ్యూహం లేకుండా, సీటస్థాయి ఎత్తుగడలతో ప్రతిపక్షాలు ప్రజలనుకూడా వక్రమార్గం పట్టిస్తున్నాయి. ఈ ప్రతిపక్షాల వర్తన సమర్థనీయంకాదు.

బుచ్చి -వేల్పుల రామయ్య

స్పీడ్ బ్రేకర్లు చంపుతున్నాయి

బాలాజీనగర్ మెయిన్‌రోడ్డులో ఇటీవల కొత్తగా వేసిన స్పీడ్ బ్రేకర్లు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించి జనాన్ని చంపుకుని తింటున్నాయి. మున్సిపాల్టీవారు ఏ కొలతలతో వేశారోగాని, స్పీడ్ బ్రేకర్లు చిన్నసైజు అడ్డుగోడల్లా వున్నాయి. పీటి దెబ్బకు జరిపి [illegible] బాలాజీ నగర్‌ను వెలివేశాయి; [illegible]

రోగులు, గర్భిణీస్త్రీలు, వసిపిల్లలకు ప్రాణాంతకంగా వున్నాయి. మనిషిప్రాణం విలువ [illegible] తెలియాలి.

నెల్లూరు -కె. ఎస్. [illegible]

ఊరికి దూరంగా చౌకదుకాణం

కావలి రామమూర్తి పేట చౌకధరల దుకాణం పేటకు నాలుగు కిలోమీటర్ల దూరంలోవుంది. రిక్షాలోపోయి తెచ్చుకో వాల్సిందే "బాధ" మాటలు ప్రజలు అనుభవిస్తున్నారు. దుకాణాన్ని పేటలోకి మార్చి, అదివారాలుకూడా తెరిచివుంచే ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల అధికారికి మా మనవి.

కావలి -రామమూర్తి పేట పౌరులు

ఓటు వేసినకాటు

నర్సింహారెడ్డి [illegible] గెలిపేందుకు పథకాలు వేస్తున్నారు. [illegible] వారిగా, మతాలవారీగా, [illegible] నిలువుకూతలుగా, అడ్డకూతలుగా చేస్తు న్నారాయన ఓటర్ల లెక్క వేస్తున్నాడు [illegible]. ఎలక్షన్లింకా నాలుగైదు రోజుల్లో జరగబోతున్నాయి. [illegible] రోజుల్లో ముగుస్తుంది. ఒక గడవారు వట్టి నోట్ల పంపకం దాంట్లో కెళ్ళేముందు లెక్కావెయ్యాలి. చూడకోవాలి గదా!

తేలెస్తు ఓటర్ల లిస్టునుబట్టి మొత్తం ఓటర్లు రెండువేల ఐదొందలదెబ్బై. ఇప్పుడు ఊళ్ళో ఉంటున్నది రెండువేల నాలుగొంద లకి మించదు. రెండు హరిజనవాడల్లో కలిపి ఎనిమిదొందల ఓట్లు, ఎస్సీల ఓట్లు ఇంకొంద ఉంటాయి. ముస్లిం ఓటర్లు రెండొందల యాభై. రెడ్లవి మూడొందలు పైచిల్లర. బ్రాహ్మణులవి ఓ మూడొందలు. బలిజ, కమ్మనాయుళ్ళవి రెండొందలు. సాలెవాళ్ళవి ఓ వంద. మిగలావి చిల్లరమల్లర. రెండు హరిజన వాడల్నీ, ముస్లిం ఓట్లని సాలిడ్‌గా రాబట్టుకుంటే గెలుపు తనదే. రెండు హరి జన వాడలమీద ఓ పదివేలు, మిగలావాళ్ల మీద మరో పదివేలూ ఒకరాత్రి వెదజల్లితే సరిపోతుంది అనుకున్నాడు నర్సింహారెడ్డి.

అవతలపార్టీ వాళ్ళు [illegible] పుల్లయ్యని పోటీపెట్టి, ఎస్సీలు, ముస్లిం ఓట్లను గుంజుకోవాలని పథకం వేశారు. ముప్పైఏళ్ళ క్రితం దాకా ఊరి పెత్తనం ఒకే కుటుంబం చేతుల్లో ఉండిపోయింది. [illegible] రంగారెడ్డి గతి ముందు. ఎలక్షన్లలో ఓడిపోయిన ఆ కుటుంబం

ఇది కథకాదు!

రంగారెడ్డి పథకం మార్చి పుల్లయ్యను రంగం లోకి దించింది. మాదిగ, మాల, ఎస్సీలు, ముస్లింలు సామాన్యంగా కాంగ్రెసుకు వేస్తుంటారు. ఈసారికూడా అలాగే జరిగి వుండేదేమోగానీ, నర్సింహారెడ్డి ఈసారి కాంగ్రెసులో లేడు. అందుకే పకడ్బందీగా ఓట్లు కొనాలని నిశ్చయించుకున్నాడు.

రెండు హరిజన వాడలకీ పుల్లయ్య మాటంటే తిరుగులేదు. పుల్లయ్య నర్సింహారెడ్డికి నమ్మినబంటు. రెడ్ల లో మెజారిటీ తనవైపే ఉన్నారు. రంగారెడ్డికి పెద్దగా డబ్బు ఖర్చుపెట్టే శక్తి లేదు కనుక ఏటు [illegible] గెలుపు తనదేనని ధీమాగా ఉన్నాడు నర్సింహారెడ్డి.

ఎన్నికల ముందు రాత్రి రానేవచ్చింది. పుల్లయ్య నమ్మకస్తుల్తో హరిజనవాడమీద ఉన్నారు. తెల్లవారేసరికి డబ్బు పంపకం పూర్తయింది. [illegible] నిర్ణయం లోలోపల జరిగి పోయింది. మరునాడే పోలింగ్. ఊరంతా వేడెక్కినా నిశ్శబ్దంగా, ప్రజలు లోనున్న అగ్నిపర్వతంలాగుంది.

ఎన్నికలు జరిగాయి. పుల్లయ్య ఎనభై రెండు ఓట్ల తేడాతో నర్సింహారెడ్డిని ఓడిం చాడు. ఊరంతా విస్తుపోయింది. తన లెక్కలెలా తారుమారయ్యాయో తెలీక తల పట్టుకున్నాడు నర్సింహారెడ్డి. తన వెనుకటి దగ్గరుండి పుల్లయ్యచేత ఊరూ వాడా తిరిగి డబ్బు పంపిణీ చేయించాడు. అనూహ్యంగా, అనివార్యంగా, పుల్లయ్య గెలుపు నర్సింహారెడ్డిని కృంగదీసింది. పగ, ప్రతీకార జ్వాలలు రేగాయి. ముప్పయ్యేళ్ళ పెత్తనం తన కుటుంబంనుంచి హరిజనవాడకి వెళ్ళిపోతుంటే చూస్తూ ఊరుకోకూడదనుకున్నాడు నర్సింహారెడ్డి.

ఎన్నికలైన మూడోరోజుకి పుల్లయ్య

—కొరవ 8వ పేజీలో

కావలి డివిజన్ సర్పంచ్‌లు

18 మండలాలు 303 పంచాయితీలు

కోవూరు మండలం

వెల్లోపాళెం: రవుటూరు ఆదిశేషయ్య; గంగవరం: గడ్డా చంద్రయ్య; ఇనమడుగు: అల్లారెడ్డి దశరథరామిరెడ్డి; కోవూరు: అత్తిపల్లి సుందరరామిరెడ్డి, లేగుంటపాడు: జెట్టి బలరామిరెడ్డి; మోడెగుంట: పాటూరు ప్రసాద్; పడుగుపాడు: కాటంరెడ్డి రామచంద్రారెడ్డి; పోతిరెడ్డిపాళెం: నలుబోలు వీరరాఘవరెడ్డి; పాటూరు: బిక్కా శేఖరరెడ్డి; వేగూరు వి. భాస్కరనాయుడు.

అల్లూరు మండలం

అల్లూరు: ఎం. అశోక్ కుమార్ రెడ్డి; బత్రకాగొల్లు: రాయి మస్తానయ్య; బీరంగుంట: పొన్నలగుంట పోలయ్య; ఈస్ట్‌గోగులపల్లి: తోట్రె రెడ్డి రమణారెడ్డి; గ్రద్దగుంట: ఎస్. ప్రకాశం; ఇందుపూరు: వేలూరు భవానీశంకరరెడ్డి; ఇస్కపల్లి: కొండూరు బోడిపోలయ్య; నార్త్ ఆములూరు: బొన్నా శీనయ్య; నార్త్ మోపూరు: ఎరబోలు హరిప్రసాద్ రెడ్డి; పురిణి: దేవిరెడ్డి దశరథరామిరెడ్డి; సింగపేట: పొన్నలూరు చంద్రారెడ్డి; వలిబెర్ల: దేవూరి కోటయ్య; వెస్ట్‌గోగులపల్లి: వలవేటి వెంకయ్య.

కొడవలూరు మండలం

ఆల్లూరుపాడు: బి. గిరిధరరెడ్డి; ఐస వాయువాళెం: ఎన్. నందకుమారరెడ్డి; బొడ్డువారిపాళెం: కె. అమరనాధరెడ్డి; దక్షిణహరిజనవాడ: వి. పురుషోత్తం; రామేగుంట: కాళ్ల వెంకటసుబ్బయ్య; గండవరం: ఎం. నరసారెడ్డి; గండవరంసౌత్: ఎం. చంద్రశేఖరరెడ్డి; గుండాలమ్మపాళెం: పి. సురేంద్రమోహన్ రెడ్డి; కమ్మపాళెం: గరికె ఓనసుబ్బయ్య; కొడవలూరు: ఒట్టూరు సుబ్బరామయ్య; కొత్తవంగల్లు: చక్కా మాలకొండయ్య; మానేగుంటపాడు: పాలిబెర్ల జనార్దనరెడ్డి; మిక్కిలింపేట: పులి వెంకటసుబ్బయ్య; నాయుడుపాళెం: ఈపూరిచిన్నయ్య; నార్త్ రాజుపాళెం: ఇ. శ్రీధరరెడ్డి; పెయ్యలపాళెం: గండవరపు ప్రభాకరరెడ్డి; రామన్నపాళెం: పెళ్ళకూరు ప్రభాకరరెడ్డి; తలమంచి: యరబోలు సుబ్రహ్మణ్యం; వెంకన్నపాళెం: వై. పెంచలయ్య; యల్లాయపాళెం: జి. బాలకృష్ణారెడ్డి.

విడవలూరు మండలం

అలగానిపాడు: పాల్చూరు కమలాకర్ రెడ్డి; అన్నారెడ్డిపాళెం: మాదవర్తి పోలయ్య; చౌకిచర్ల: ఎల్లు రమణయ్య; దంపూరు: యరమాకల వెంకటరమణారెడ్డి; దండిగుంట: కాగొల్లు సుబ్బయ్య; టిన్నె: అదాల వెంకటరమణయ్య; ముదివర్తి: కోడూరు ప్రభాకరరెడ్డి; పార్లపల్లి: బద్వేలు ఆదిశేషారెడ్డి; రామచంద్రాపురం: ఊటుకూరు గోవిందయ్య; రామతీర్థం: కాటంరెడ్డి గోపాలరెడ్డి; ఊటుకూరు: రామిరెడ్డి రామచంద్రారెడ్డి; వరిణి: నూకలపాటి వెంకురెడ్డి; వావిళ్ల: కొండూరు సుబ్బారెడ్డి; విడవలూరు కొమరగిరి సుబ్రహ్మణ్యం;

బుచ్చిరెడ్డిపాళెం మండలం

బుచ్చిరెడ్డిపాళెం: మేనకూరు బాలకృష్ణారెడ్డి; బెల్లాయపాళెం: పొందల్ల వెంకయ్య; దామరమడుగు: మోడేగుంట రమణయ్య; ఇస్కపాళెం: దేవెళ్ళ కమలాకర్ రెడ్డి; కలయకాగొల్లు: బీమల రాధాకృష్ణయ్య; కట్టుబడిపాళెం: వై. వెంకటరత్నం; మినగల్లు: కాటంరెడ్డి గోపాలరెడ్డి; మునులపూడి: డి. కోటారెడ్డి; నాగమాంబాపురం: [illegible] పెదశేషయ్య; పంచేడు: పి. కృష్ణారెడ్డి; పెనుబల్లి: ముల్లాల గురునాథం; రేబాల: పోకంరెడ్డి శ్రీనివాసులురెడ్డి; సజ్జాపురం (?): వి. ప్రసాద్‌నాయుడు; [illegible]: రాగాం రమణయ్య. నాగాయగుంట: జి.కొండయ్య

ఇందుకూరుపేట బిట్-2 గ్రామపంచాయితి

టెండరు ప్రకటన

1988-89 సంవత్సరమునకుగాను యిందుకూరుపేట బిట్-2 (కొత్తూరు) గ్రామపంచాయితీకి దఫాలవారీగా ఈ క్రింద తెల్పిన సామానులు సరఫరా చేయుటకుగాను అర్హులైన డీలర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరులో పాల్గొనదలచినవారు ఆయా అంశముల ఎదురుగా తెల్పిన ధరావత్తు మొత్తము చెల్లించి టెండరులో పాల్గొనవలసినది. సదరు టెండర్లు యిందుకూరుపేట బిట్-2 గ్రామపంచాయితి కార్యాలయమునందు 20-4-88 తేది సాయంత్రం 4 గం॥ వరకు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు కార్యాలయము పనివేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

సరఫరా చేయవలసిన సామానులు	ధరావత్తు
1) వీధి విద్యుద్దీపముల స్పేరు పార్టులు (ఫిలిప్స్-క్రాంప్టన్ కంపెనీలకు ప్రాధాన్యత ఇవ్వబడును)	50/-
2) పొంపుసెట్ల స్పేరు పార్టులు	50/-
3) స్టేషనరీ సామానులు	25/-
4) పబ్లిక్ హెల్తు స్పేపరు వస్తువులు వగైరా	10/-
5) పబ్లిక్ హెల్తు నిర్వహణ పరికరములు	10/-
6) L. F. పుస్తకములు, ఫారములు	5/-
7) ప్లాస్టిక్ ఇనుప కుర్చీలు (గ్రా[illegible] మరియు ఇతర అధరైజెడ్ కంపెనీలు)	60/-

పి. రామసుబ్బారెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

నెల్లూరులో టెలిఫోన్ల దుస్థితి

రాంగ్ నెంబర్లు-అబందర బిల్లులు!

టెలిఫోను కలిగివుండడం ఎంత సౌకర్యమో, ఈ రోజుల్లో అంత శాపమూ అని కూడా అనిపిస్తున్నది. ఆటోమేటిక్ ఎక్స్ఛేంజి రాకముందు ఆపరేటర్ల అలక్ష్యంతో ఎంత బాధపడవలసివచ్చిందో; ఆటోమేటిక్ ఎక్స్ఛేంజి, దానితోబాటు ఎస్.టి.డి. సౌకర్యం కలిగిన నేడు రాంగ్ నంబర్లతో, అలవిగాని బిల్లుల భారంతో అంతకంటే ఎక్కువగా దురవస్థలపాలు గావలసివస్తున్నది. ఎస్.టి.డి. పెట్టుకున్నవారు కొంతకాలమైన తర్వాత వేలకు వేలకు వచ్చే బిల్లులకు భయపడిపోయి, చెల్లించలేక ఆ సౌకర్యాన్ని రద్దు చేసుకొంటున్నారు. కొందరైతే టెలిఫోన్ ఎక్కువకాలం ఆర్డరులో వుండకపోవడం, ఒకనంబర్ కావలిస్తే నాలుగైదుసార్లు డయల్ చేయవలసిరావడం, ఫోను ఒక నిమిషంలో బాగుండడం మరు నిమిషంలో చెడిపోవడం, రాంగ్ నంబర్లు రావడం, అనుకున్న దానికంటే బిల్లులు అధిక మొత్తంలో రావడం... ఈ అన్ని కారణాలవల్ల కొందరు వినియోగదారులు విరక్తి చెందుతున్నారు. కొందరైతే అసలు టెలిఫోన్ తీసేసుకొంటున్నారు.

ఎస్.టి.డి., ట్రంకాల్సు బిల్లులు సంబంధించి వినియోగదార్లలో ఒక పెద్ద అపోహకూడా వుంది. ఒకరిబాల్సు ఇంకొకరి నెత్తిన పడుతున్నాయని, అది టెలిఫోన్ సిబ్బందికి తెలిసే జరుగుతున్నదా అనుకుంటున్నారు. ఇది నిజంకాకపోవచ్చు; కానిఇటువంటిఅవినీతిపనులు జరుగుతున్నా యనే అపోహమాత్రం తీవ్రంగా వుంది. తమకు సంబంధంలేని నంబర్లు ట్రంక్‌కాల్ బిల్లులోవుండి, బిల్లుమొత్తం అధికంగా వున్నా, ఎస్.టి.డి. బిల్లు మామూలుకంటే

నెల్లూరు సంగతులు

అనూహ్యమైనంత ఎక్కువగావుంటే టెలిఫోన్ అధికార్లకు ఫోన్ చేస్తే, బిల్లుకట్టి ఫిర్యాదు చేయండి; విచారించి తప్పువుంటే సవరిస్తాం అని చెప్తారు. విచారణలేదు సవరణలేదు, చెప్పినట్లు ఎంత మొత్తమైనాకట్టి చెంపలేసుకోవలసి వస్తున్నది. ఒక్కవిధంగాకాదు; అన్నివిధాలుగా టెలిఫోన్ వినియోగదార్లు టెలిఫోన్ బాధితులుగా తయారయ్యారు. టెలిఫోన్ పెట్టుకున్న ప్రతి ఒక్కడు ఇదేంటిరాబాబూ అనుకో వలసివస్తున్నది.

కొరవ 8వ పేజీలో

ఏ పార్టీకి పెద్దగా తరుగు లేదు, మెరుగూ లేదు!

ఇటీవల జరిగిన జిల్లా రాజకీయాలను ఆకట్టుకొనిన మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలు జరిగి ముగిశాయి. ఎన్నికల ప్రక్రియలో మండల కార్యాలయాల్లోకూడా చక్రం తిప్పినవారు ఎమ్మెల్యేలు, మండలాధీశులు, నాయకులుగా పెద్దలు అన్నిస్సి కావు; ఈ ఉపాధ్యక్షులు లేకుంటే జిల్లా రాజకీయాలే స్తంభించి పోతాయన్నట్లువారు, అన్ని పార్టీల నాయకులు.

ఎమ్మెల్యేలలోకూడా సర్వేపల్లి శ్రీ ఆదాల రామకృష్ణారెడ్డి, రాపూరు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి వరిన ఎవరి, పన్నిన వన్నాగాలు, చేసిన కృషి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. మొత్తం 46 మండలాలలో పెద్దగా ప్రమేయమున్న ముత్తుకూరు, పొదలకూరు మండలం ఎన్నికలే ఘనేరంజుగా జరిగాయి.

ముత్తుకూరు మండలంలో రామకృష్ణారెడ్డి నాయకత్వాన ఫిరాయింపు అస్త్రం ప్రయోగించారు. ఎన్నికరోజు కాంగ్రెస్ సర్పంచ్‌లు ఓటింగుకు రాకుండా చేయడానికి మూడు దారులలో తెలుగు దేశంను నిలబెట్టారట. వెంకటాచలంమీదుగా వస్తున్న కాంగ్రెస్ కార్లకు రెండెద్దులబండి అడ్డం పెట్టబోయారట. సమావేశం సమయంలో సర్పంచ్‌లను కొట్టి, లాక్కుపోవడానికి ప్రయత్నించారట. ఈ ఘర్షణలో రామకృష్ణారెడ్డికికూడా దెబ్బతగిలినట్లుంది. ఇంత చేసినా పాపం ఎమ్మెల్యే అభ్యర్థి ఓట్ల తేడాతో ఓడిపోయారు. పల్లాపు సర్పంచ్ శ్రీ దువ్వూరు రవిచంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెల్చారు. గూడూరు ఎమ్మెల్యే శ్రీ మర్గాప్రసాద్‌ను ప్రత్యేకంగా పిల్చి, ఒక్కడ ఓటు వేయించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

పొదలకూరులో తెలుగుదేశం విజయానికి క్రెడిట్‌ను జడ్పి చైర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డి క్లెయించేసినా, కాయకష్టం రామనారాయణరెడ్డిదే. సర్పంచ్ లందరికీ తానే స్వయంగా బాడీగార్డులాగా వ్యవహరించి, అంకయ్యగౌడ్ అంగబలాన్నుంచి రక్షించి, గెల్పించుకున్నాడు.

మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలు- ఒక పరిశీలన

కాంగ్రెస్ నాయకత్రయం జెడా రె, గురా రె, జెకె లకు వెంకటగిరివాసిలో అప్రతిష్ట ప్రమాదం తప్పించింది ఇందుకూరుపేట. బలాబలాలు సరిసమానం కావడంతో టాస్‌లో కోఆప్టెడ్ మెంబరు ఒడ్డు తెచ్చుకొని గంగపట్నంసర్పంచ్ శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడుగా గెల్చారు. జగదేవిపేట సర్పంచ్‌ను కాంగ్రెస్‌పటసలో కూర్చోబెట్టి జె. కె. తన పరువు నిల్పుకున్నా, జెలివారి రామచంద్రారెడ్డిగారు మాత్రం కుడితిపాళెం సర్పంచ్ చేజారి పోవడంతో పన్నాగం తప్పించుకోలేక పోయారు. లేబూరు సర్పంచ్ శ్రీ రామానుజులరెడ్డి ప్రవర్తన అనాగరికంగా వుంది.

బుచ్చిలో సిపిఎం ఎమ్మెల్యే శ్రీ జక్కా వెంకయ్యచేత కాంగ్రెస్ అభ్యర్థిని ప్రతిపాదింపచేసి, మేనకూరు బాలకృష్ణారెడ్డి ప్రతిష్ట పెంచుకున్నారు. పంచాయతీ రాజకీయాలంటే తనకు పట్టింపేలేదని ఎంత చెప్పినప్పటికీ, బెజవాడ పాపిరెడ్డిగారికి అవమానం కల్గించే ఓటమి కాదా ఇది? పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు చివరి నిముషంలో 'విశాలహృదయం'తో వ్యవహరించి, తన కుమారుడు శ్రీ పెళ్లకూరు ప్రభాకరరెడ్డిని రంగంలోనుంచి తప్పించి, కొవవలూరును శీనయ్య సేనకు ఇప్పించారు. ఎంతైనా శ్రీ రంగయ్య, రామచంద్రయ్యకు మాజీ శిష్యుడు కదా!

సంగంలో ఇద్దరు డాక్టర్ల వైరం ఉపా

-కొరవ 12 వ పేజీలో

ఆశయాలు ఘనంగావున్నాయి- ఆచరణలోనే వెల్లికల పడ్డారు!

కావలి మునిసిపల్ కొత్త కౌన్సిల్ ఏడాది చరిత్రను సింహావలోకనం చేయబోతే ఎటుచూసినా పెదవి విరుపులు, పదేపదే నిట్టూర్పులుతప్ప సంతృప్తి పిలికలు ఒక్కటంటే ఒక్కటి కన్పించడంలేదు. చైర్మన్ డాక్టర్ ప్రభాకరనాయుడు చాలా ఉత్సాహంతో, చాలా చాలా ఆదర్శాలతో పదవి చేపట్టారు. కావలిటౌనును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని, మునిసిపాలిటీ నిర్వహణలో, పరిపాలనలో అవినీతికి తావులేకుండా చేస్తానని పదేపదే చెప్పేవారు.

కానీ ఆయన కన్నకలలేవీ ఫలించలేదీ ఏడాదికాలంలో. ప్రభాకరనాయుడు తెలుగుదేశం చైర్మన్. కాని కౌన్సిల్‌లో ఆయనకు మెజారిటీలేదు. కాంగ్రెస్ ది సంఖ్యాబలం. పైగా కాంగ్రెస్ కౌన్సిలర్లందరూ యానాదిరెడ్డిగారి శిబిరాన్ని పాటించి ఒకేమాటపై నిలబడివున్నారు. వున్న 12 మంది దేశం కౌన్సిలర్లలో పన్నెండు చీలికలు; పద్నాలుగు ముఠాలు! పాపం చైర్మన్ పైకి ఎంత తెలుగు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా, లోలోపల కాంగ్రెస్ శరణంగచ్ఛామి అనక తప్పడం లేదు. ఏపని చేయాలన్నా అందర్నీ సర్దుకొనిపోక తప్పనిపరిస్థితి. ఎక్కడికక్కడ ఎప్పటికప్పుడు రాజీపడుతూ పనిచేయాల్సి రావడంతో ప్రభాకరనాయుడు ప్రతిభ నిర్వీర్యమైపోతుంది.

కావలి మునిసిపాలిటీ వార్షికోత్సవ సమీక్ష

ఏదోచెయ్యాలనే అత్యుత్సాహంతో కలెక్టర్‌ను మంచి చేసుకొని క్రాంతి పథం క్రింద నిధులు సంపాదించి వాటాక్రింద 13 లక్షల మున్సిపల్ డబ్బు ఖర్చు చేయడం అందరి తిట్లకూ ఆస్కారం కల్గించింది. అప్పుడు మొదలు పెట్టిన పనులేవీ పూర్తికాకుండా నిల్చిపోవడం మరీ ఘోరం.

టీచర్ల నియామకంలో కౌన్సిల్‌లోని ఇరువర్గాల వారు పరస్పర నిందారోపణలతోనే కాలక్షేపం చేయడం, విద్యార్థుల తల్లి దండ్రులనుంచి విమర్శలకు తావిస్తుంది. ఐదేళ్ల నుంచి టీచర్లులేకుండా పిల్లల చదువులేమి కావాలి? పారిశుద్ధ్య పనివారి సంగతి అంతే! కొత్తవారిని నియమించరు; వున్నవారిపై అదుపులేదు. ఫలితం రోడ్లలో పేరుకుపోతున్నచెత్త మురుగు కంపుతో దోమల ఫ్యాక్టరీలుగా తయారౌతున్న సైడుకాలువలు! చెత్త ఎత్తడానికి రెండు ట్రాక్టర్లుండేవి. అప్పటికి వాటి ఖరీదుకు మించి రిపేర్లుఖర్చు పెట్టారు. పైగా బాడుగ ట్రాక్టర్‌కోసం లక్షా 20 వేలు చెల్లించారు.

ఎండాకాలం ఇంకా పూర్తిగా రాలేదు. అప్పుడే వెంగళరావునగర్, కచ్చేరిమిట్ట ప్రాంతాలలో మంచినీటి కొరత; అసలు సిబ్బందిని చూస్తూ పాలకులే చదువు పడనిదే బాగింగు కదలడంలేదన్నమాట సర్వత్రా వినిపిస్తూంది. కౌన్సిలర్లకూ ముడుపులు చెల్లించాల్సిన దుర్గతి అప్పుడప్పుడూ

కొరవ 6 వ పేజీలో

నెల్లూరు టవున్‌హాలులో మార్చి 20 నుండి 26 తేదివరకు యల్లంరాజు శ్రీనివాసరావు రామాయణంపై ప్రవచించారు. మొదటిరోజు వేదికపైన ఎడమనుండి వరుసగా.దుగ్గిశెట్టి వెంకటరమణయ్య, మద్దాలి మల్లికార్జునరావు, పంగాన్నుల బాసిరామయ్య, ఉపన్యాసకులు శ్రీనివాసరావు.

కొడవలూరుకు జూనియర్ కాలేజి కావాలి!

మండల కేంద్రమైన కొడవలూరులో జూనియర్ కాలేజి లేదు; మండలాలు ఏర్పాటుచేస్తే ప్రజల గుమ్మందగ్గరికే సకల సౌకర్యాలు నడిచివస్తాయని బాకాలూదిన ప్రభుత్వం మిన్నకున్నది. మండలాలు వచ్చినా మాకు ఒరిగిందేమిటన్నది ప్రజల ప్రశ్న.

కొడవలూరుమండలంలో కొడవలూరు, నార్తురాజుపాలెం, యల్లాయపాలెం, గండవరంలలో కలిసి నాలుగు హైస్కూళ్ళు వున్నాయి; తలమంచి,పద్మనాభునిసత్రం, గుండాలమ్మపాలెం, మానేగుంటపాడు, కొత్తవంగల్లులలో అయిదు ప్రైమరీ పాఠశాలలున్నాయి. వీరంతా హైస్కూలు చదువు పూర్తిచేసినా కాలేజీలో చేరడానికి నానాతంటాలుగా వుంది. కాబట్టి కొడవలూరులో జూనియర్ కాలేజి పెడితే ఈ విద్యార్థులందరికీ సౌకర్యంగా వుంటుందని, ప్రసాద్ థియేటర్ దగ్గర ఇందుకు అనువైన స్థలంకూడా వున్నదని, వెంటనే వచ్చే విద్యాసంవత్సరంలో కాలేజి ఏర్పాటు చెయ్యాలని కమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులు కోరుతున్నారు.

జిల్లా వార్తలు

గూడూరు బడి ఉత్సవం

గూడూరు డి. ఎస్. ఆర్. పురపాలక వున్నత పాఠశాల వార్షికోత్సవం 28 తేది జరిగింది. పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శ్రీ వై. రామారావు అధ్యక్షించారు. డాక్టరు సి. జనార్దనరెడ్డి ముఖ్య అతిథి; మున్సిపల్ కమీషనర్ శ్రీ ఎం. కె. ముస్తఫాషరీఫ్, కౌన్సిలర్ శ్రీ యల్లసిరి గోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ సుబ్బారావు మోహన్‌రెడ్డి ప్రసంగించారు. మున్సిపల్

—కొరవ 12 వ పేజీలో

నెల్లూరు ప్రిన్సిపల్ ముం॥ కోర్టులో
O. P 44 of 88
1. Peter Jayaraj & another
-పిటీషనర్లు
[illegible] -రెస్పాండెంటు

[illegible] లో మొత్తము రు 14,000 [illegible] ఇంటి, [illegible] రు [illegible] పై [illegible] [illegible] కోర్టువారు పిటీషనర్లు పిటీషను దాఖలు చేసినందున, మీకు ఆక్షేపణ వున్నయెడల 18-4-88 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో తెల్పుకోవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి. వి. రమణారెడ్డి
పిటీషనర్ల అడ్వొకేటు

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో
O. P. No. 111/88

1. లాక్లాడు రమణమ్మ
2. లాక్లాడు సీత
3. లాక్లాడు వెంకటనాగప్రసాద్
4. లాక్లాడు రాజు
5. లాక్లాడు శ్యామలగౌరి -పిటీషనర్లు

Nil -రెస్పాండెంట్లు

నోటీసు

యిందుమూలముగా తెలియజేయడమేమనగా పైన పేర్కొన్న పిటీషనర్లలో 1 వ పిటీషనరు చనిపోయిన లాక్లాడు రామకృష్ణమనాయుడు భార్యయున్నూ, 2,5 పిటీషనర్లు కుమార్తెలున్నూ, 3,4 పిటీషనర్లు కుమారులు అయివున్నారు. సదరు లాక్లాడు రామకృష్ణమనాయుడు తే 22-7-87 దిన చనిపోయినాడు. సదరు చనిపోయిన లాక్లాడు రామకృష్ణమనాయుడుకి పైన పేర్కొన్న పిటీషనర్లు మాత్రమే వారసులనియు, సదరు చనిపోయిన రామకృష్ణమనాయుడుకి గవర్నమెంటువారిద్వారా రావలసిన బాకీలు మొత్తము సదరు పిటీషనర్లకు మాత్రమే వసూలు చేసుకొను హక్కు కలదనియు, మరియు పిటీషనర్లు మాత్రమే సదరు చనిపోయిన రామకృష్ణమనాయుడుకి వారసులనియు "ఇండియన్ సక్సెషన్ యాక్టు" ప్రకారము పై కోర్టునందు సక్సెషన్ సర్టిఫికేటుజారీచేయమని పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటీషను తే 30-4-88 దికి వాయిదా వున్నది. ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవచ్చును అని తెలియజేయడమైనది.

వలగట్ల కోటేశ్వరరావు
పిటీషనర్ల అడ్వొకేటు
గూడూరు.

టెండరు ప్రకటన

నెల్లూరు మండలము నారాయణరెడ్డిపేట గ్రామపంచాయితీ తే 31-3-88 దిన వరకు 4 [illegible] 40-W. [illegible], [illegible], [illegible], [illegible] [illegible], [illegible] M.V. [illegible] 250 [illegible], [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వారిగా [illegible] [illegible] 30-00 [illegible] తే 20-4-88 దిన మధ్యాహ్నం 11 గంటలలోపల టెండర్లు [illegible] [illegible] అదే రోజు మధ్యాహ్నం గం॥ 11-30 పైన [illegible] టెండరుదార్ల సమక్షమున టెండర్లు పరిశీలించబడును.

[illegible] సర్పంచ్
నారాయణరెడ్డిపేట

నెల్లూరు ఉప్పుసత్యాగ్రహ [illegible]

శ్రీ వెంగళరావు

ఉప్పు సత్యాగ్రహం సంస్మరణోత్సవంలో పాల్గొనడానికి కేంద్ర పరిశ్రమల మంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు 14 తేది ఉదయం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరులో దిగుతున్నారు.

సంస్మరణోత్సవ సందర్భంలో ఆరోజు ఉదయం 8.30 కు ఇందిరాభవన్ నుండి వూరేగింపు వుంటుంది. ఉప్పుసత్యాగ్రహం మొదటి బృందంలో తొలి సత్యాగ్రహి ఎన్నికైన యువకుడైన డాక్టర్ జలవద గోపాలరెడ్డిగారుకూడా వూరేగింపులో నడవాలని వుత్సాహపడుతున్నారు. వెంగళరావు గారు వూరేగింపానంతరం బుచ్చిరెడ్డిపాళెంలో జరిగే కాంగ్రెస్ మండలాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సర్పంచుల అభినందనసభలో పాల్గొని వుపన్యసిస్తారు. సాయంత్రం 4 గంటలకు మైపాడు సాగరతీరంలో ఉప్పు సత్యాగ్రహ జ్ఞాపక చిహ్నంగా నిర్మించబడిన స్తూపాన్ని ఆవిష్కరించి, అక్కడ జరిగే సభలో వుపన్యసిస్తారు. సభకు శ్రీ జనార్దనరెడ్డి అధ్యక్షత వహిస్తారు. సజీవులుగావున్న ఆనాటి సత్యాగ్రహులు సన్మానింపబడతారు. చిరోజుపరకు అనుకొంటున్న కార్యక్రమం ఇది.

మాకు తెలిసి ఉప్పు సత్యాగ్రహం చేసిన వారిలో ప్రస్తుతం శ్రీ జలవాద గోపాలరెడ్డి, బొద్దు సుబ్బరామరెడ్డి, గద్దెల సుబ్రహ్మణ్యంగారలు సజీవులుగా వున్నారు. పలేకాక జిల్లాలోని స్వాతంత్ర్య సమర యోధులందరూ వచ్చి ఈ మహోత్సవంలో పాల్గొని, దానికి స్ఫూర్తిని, శోభను కల్గించగలిగితే సంతోషంగా వుంటుంది.

డాక్టర్ అలెగ్జాండర్

తమిళనాడు గవర్నరు, ఒకప్పటి వి. ఆర్. కాలేజి లెక్చరరు అయిన డాక్టర్ పి. సి. అలెగ్జాండర్ 16 తేది నెల్లూరు వచ్చి ఆ సాయంత్రం వి. ఆర్. కాలేజి అధ్యాపకుల సమావేశంలో వుపన్యసిస్తారట; ఆరాత్రి విందును సేవిస్తారట. అనధికారికంగా తెలిసిన కార్యక్రమం ఇది.

"పలికెడిది భాగవతమట, పలికించెడువాడు రామభద్రుండట" అన్నట్లు ఈ కార్యక్రమంపేరు వి. ఆర్. కాలేజి అధ్యాపకులది; ఏర్పాటు చేసినవాడు సంజీవరెడ్డిగారు. 'రూపవాణి'లో జరగవలసిన కార్యక్రమం ఈ విధంగా రూపాంతరం పొందింది. ఆ [illegible] [illegible], [illegible] వేయవలసి [illegible] [illegible] [illegible].

జనార్దనరెడ్డి

కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి రేపు (9 వ తేది) 14 తేది ఉప్పు సత్యాగ్రహ సంస్మరణ కార్యక్రమ నిర్వహణకోసం నెల్లూరు వస్తున్నారు. ఉ. 11 గంటలకు ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ ముఖ్యుల సమావేశం జరుగుతుంది. సాయంత్రం గనుపాడి, జె. కె. పరిశ్రమలంతా మైపాడుకుపోయి సభాస్థలి, అక్కడ జరగవలసిన ఏర్పాట్లు పరిశీలించి వస్తారట.

జనార్దనరెడ్డి వెంగళరావుగారి బుచ్చి కార్యక్రమంలోకూడా పాల్గొంటారట.

శ్రీనివాసులురెడ్డి

మంత్రిత్వం పోతేపోయిందిగాని నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి పర్యటన కార్యక్రమం అరైవెల్-డిపార్చర్‌లతో గంటలు నిమిషాలతోటి మంత్రి కార్యక్రమంవలెనే వచ్చింది. ఒక్కటేమాత్రమే తేడా-అప్పుడు కార్యక్రమం క్రింద పి. ఎ. సంతకం వుండేది; ఇప్పుడు ఆ స్థానాన్ని గంగాధరం తీసుకున్నాడు.

శ్రీనివాసులురెడ్డి పర్యటన మే నెలలో; ఇప్పుడే ఇస్తే మరచిపోతారు. నెలాఖరున ప్రకటిస్తాము.

-తరువాయి 7 పేజీలో

కొట్టు అమ్మబడును

నెల్లూరు సంతపేటలో ఇనుప అంగళ్ల వద్ద షుమారు 37 అంకణముల విస్తీర్ణముగల కొట్టు అమ్మబడును. వివరములకు: అదే ఇంటిలో

బి. లక్ష్మీనారాయణరావు
11/252, సంతపేట. నెల్లూరు-524001

నెల్లూరు 1 వ అ॥ డి॥ ము॥ కోర్టులో
EP 316/86
OS.346/73

M/s Nagamutteswara Money Rolling Co. rep. by M V. Kondaiah. -వాది
[illegible] ఆనందరామిరెడ్డి వగైరాలు. -ప్రతివాది

యీ దిగువన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 11-4-88 పగలు 10 గంటలకు పై కోర్టువారివలన యాలం జరిగించబడును

షెడ్యూలు

నెల్లూరు టవును రామమూర్తి నగరులో 1వ ప్రతివాది తాలూకు మున్సిపల్ వార్డు 16 డోరు 486/1 గల మిద్దెఇల్లు పెంకుటిల్లు, కాళీస్థలంనకు హద్దులు.

తూ॥ దువ్వూరు సుందరరామిరెడ్డి యింటి ప్రహరి గోడ, ద॥ క్రిష్ణపట్నం రోడ్డు, ప॥ యీ యింటి ప్రహరీగోడ,

ఉ॥ [illegible] ప్రహరీగోడ. యీ హద్దులలో కట్టబడిగల మిద్దెయిల్లు. పెంకుటిల్లు [illegible] 14 అంకణములున్నూ, యిందుకు [illegible] కాళీస్థలం 20 అంకణములున్నూ, యీ స్థలంలోవుండు బోరింగ్ [illegible], [illegible] యీ యింటికి అమర్చిన [illegible], ద్వారబంధములు, కిటికీలు, అలమరలు, ఎలక్ట్రిక్ ఫిటింగులున్నూ, మునిసిపాలిటీవారికి ప్రతివాది చెల్లించవలసిన పన్నులు రు 3830-60 ల [illegible] యాలం జరుగును.

DHR Value : 20,000-00
Amin Value : 25,000-00

S. V. Sarma
Advocate.

కావలి మున్సిపాలిటీ
(1 వ పేజీ తరువాయి)

తప్పటంలేదు. కొందరు కాంట్రాక్టర్లు కొందరు కౌన్సిలర్లను కొని తమ జేబులో వేసుకున్నట్లే మాట్లాడుతున్నారు. ఈఅప్రతిష్ఠ ఆ కొందరికే పరిమితమౌతుందా?

టౌనుసమస్యల విషయంలో, అభివృద్ధి విషయంలో ఇటు దేశం, అటు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఇద్దరూ శ్రద్ధాసక్తులున్నవారే. రాజకీయభేదాభిప్రాయాలెట్లావున్నా, పనులవిషయంలో వారు ఆసక్తికనపరచడం వల్లనే టౌనులో ఈమాత్రమైనా పనులు జరుగుతున్నాయి. లేకుంటే కౌన్సిల్ బలాబలాలదృష్ట్యా ఎప్పుడో ప్రతిష్టంభన ఏర్పడి వుండేది. ఈ ఏడాదిలో మునిసిపాలిటీ లైట్లు, మంచినీళ్ళు, రోడ్లు, మురుగుపారుదల నిర్మాణం తదితరాలకు 20 లక్షలు ఖర్చు పెట్టింది. ★

మేన్ ఆఫ్ ది ఇయర్

ఆంధ్రజ్యోతి వారపత్రిక జ్యాకెట్‌లో ఈ ఏడాది ప్రముఖ తెలుగు వ్యక్తి, మేన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైనారు శ్రీ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి. ఎన్టీ రామారావు, జనరల్ కృష్ణారావు వంటి వారిని ఎన్నుకున్న ఆంధ్రజ్యోతి వారకులు సుబ్బరామిరెడ్డికి ఆ పట్టం కట్టడంవిశేషమే.

నెల్లూరు జిల్లాలో తిక్కవరపు సుబ్బరామిరెడ్డికి సరితూగే సంపన్నులు చాలామంది వుండవచ్చు; కానీ ఆయనవలె నెల్లూరుకు పేరు తెచ్చేవారు ఎవరూలేరు. రాష్ట్రస్థాయిలో ప్రముఖుడుగా ఎదిగిన సుబ్బరామిరెడ్డిని 10 తేది విశాఖపట్నంలో 108 సంస్థలు కలిసి సన్మానిస్తున్నాయి.

నెల్లూరు పురపాలక సంఘం

వేలం నోటీసు

నెల్లూరు పురపాలక సంఘమునకు సంబంధించిన జలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగ్స్ మిద్దె పైభాగములో మధ్య ఖాళీభాగము 3 సంవత్సరముల కాలమునకు గుత్తకిచ్చు హక్కును పురపాలక కమీషనర్‌గారిచేగాని వారిచే అనుమతిపొందిన యితర అధికారిచేగాని, పురపాలకసంఘ కార్యాలయము వద్ద 25-4-88 తేది సోమవారం ఉదయం 10-30 గంటలకు బహిరంగ వేలము వేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. వేలమునకు సంబంధించిన వేలము షరతులు మరియు ఇతర వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

యస్. ఎ. సత్తార్ - కమీషనర్.

ఉత్తరక్రియలు

మా తల్లి

కేతిరెడ్డి వెంకటసుబ్బమ్మగారు

4-4-88 తేది సోమవారం స్వర్గస్థులైనారు.

14-4-88 గురువారం పెద్దకర్మ కావలిలో మా స్వగృహమునందు జరుపబడును.

కాన బంధులకు; మిత్రులకు, తెలియపరచడమైనది.

కేతిరెడ్డి [illegible]రామిరెడ్డి (కుమారుడు)
" సుందరరామిరెడ్డి "
" వెంకటసుబ్బారెడ్డి "
మల్లవరపు సులోచనమ్మ (కుమార్తె)

ఇందుకూరుపేట యువతి

(మొదటి పేజీ తరువాయి)

[illegible] అయితే ఆమె [illegible] ఉన్నీసాకు ఇవ్వకుండా, పోలీసులు తమ దగ్గరే పెట్టుకున్నారట. ఇలాగా ఏదో చేస్తుంటే, పోలీసులు ఇచ్చినదానిని ఆ అమ్మాయి తల్లిదండ్రుల [illegible] తెలియకుండాపోయింది. పోలీసులు కూడా ఈ కేసువిషయమై తమ దర్యాప్తును అర్థాంతరంగా నిలిపివేసినట్లున్నారు.

రహమత్ ఉన్నీసాను కలిసిమాట్లాడటానికి ఈ విలేఖరిచేసిన ప్రయత్నం ఫలించలేదు. ఆమె 7 తేది ఉదయం మళ్ళీ సాయికృష్ణను కలవడంకోసం హైదరాబాదు వెళ్ళిందట. ఆమె తల్లి చెప్తున్న వివరాలను బట్టి రహమత్ ఉన్నీసా సాయికృష్ణ కుటుంబంలో ఒకసభ్యురాలుగా మెలిగేదట. తనతోపాటుగా తనచెల్లెలు రావూఫా (18)ను కూడా ఒకటిన్నర సంవత్సరం నుంచి వాళ్ల ఇంట్లోనే వుంచిందట. సాయికృష్ణపిల్లలు, భార్య మాధవిలతో ఉన్నీసా కలిసి ఫోటోలుకూడా తీయించుకొనివుందట. తన కూతురుకు శ్రీమతి మాధవి నగలు వేయించిందని, తాను దొంగతనానికి పాల్పడవలసిన అవసరం లేదని ఆమె చెపుతుంది.

ఉన్నీసా కుటుంబం చాలా పేదరికంలో వున్నట్లు వారిఇల్లుచూస్తేనే తెలిసిపోతుంది. ఆమెతల్లి, తండ్రి కూలిపనులకు వెళ్లేవారే. అటువంటి వారికి వున్నట్లుండి అంత సిరి ఎక్కడనుండి వచ్చిందనేది ప్రశ్న. నిజంగా ఉన్నీసా దోపిడి పాల్పడి వుంటే ముఖ్యమంత్రి కుటుంబీకులు ఎందుకు పట్టీపట్టనట్లు, వున్నారు? ఆమెను, నగలను పోలీసులు తీసుకొని వెళ్ళినా వారెందుకు పట్టించుకోలేదు? తిరిగి ఎందుకు ఇచ్చేశారు? అవి పోలీసుల దగ్గరే ఎందుకు వుండిపోయాయి? ఉన్నీసాపట్ల అంతసౌమ్యంగా వ్యవహరించడానికి [illegible] కుటుంబం [illegible] తెలుసుకొనివుండాలి? లేక ఆ కుటుంబంలో [illegible] లేమైనా వున్నాయా?

అసలు ఉన్నీసా ముఖ్యమంత్రి ఇంట్లో స్థానం సంపాదించడమే విచిత్రంగావుంది. ఒక స్థాయి [illegible] పనిమనిషిగా వుంటూ [illegible] వరకు [illegible] దట. రెండు మూడునెలలపాటు అమెరికా వెళ్లి, తన్పించక పోయేసరికి వదిలివేశారట. సంవత్సరం తరువాత శ్రీమతిమాధవి ఉన్నీసా తనదగ్గరవున్నట్లు జాబువ్రాసిందట. ఇల్లువదలి పారిపోయినయువతి హైదరాబాదుకు, అదీ ముఖ్యమంత్రి ఇంటికి ఎట్లా పోగల్గింది? [illegible] రోడ్లోనిలబడి ఏడుస్తుంటే సాయికృష్ణ ఆయనభార్య తనను కార్లో ఎక్కించుకొని పోయినట్లుఆమె ఇందుకూరుపేటలో చెప్పిందట. నమ్మడానికి ఇదిసినిమాకథ కాదుకదా!

ఉన్నీసా ఈమధ్య కాలంలో అప్పుడప్పుడు ఇందుకూరుపేటకు రావడం, వచ్చినప్పుడు ఖరీదైన నగలు తేవటం మామూలేనట. ఆమె తమ్ముడికి, సాయికృష్ణ [illegible] నెల్లూరు [illegible]లో సీటు ఇప్పించి చదివిస్తున్నాడట. ఉన్నీసా పనిమనిషే అయితే అంత శ్రద్ధ ఎందుకు కల్గింది? పనిమనిషికంటే చనువుగా, ఆత్మీయంగా చూచుకునే వారైతే ఇప్పుడు దొంగతనం నేరారోపణపై పోలీసుల నెందుకు పంపారు? పోలీసులను పంపినవారు ఆ తర్వాత ఎందుకు మౌనం వహించవలసి వచ్చింది? ఇంత జరిగినతర్వాతకూడా ఉన్నీసా అంత ధైర్యంగా సాయికృష్ణ దగ్గరకు మళ్ళీ ఎట్లావెళ్ళగలిగింది? ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు కావాలి. ఈ వుదంతంతర్వాత ఉన్నీసా చెల్లెలు రావూఫాను హైదరాబాదునుంచి పంపివేశారట.

ముఖ్యమంత్రి ఈ వుదంతం [illegible] ఉంది. [illegible]గా సమగ్రంగా విచారణ జరిపితే అవ్యక్తమైన విషయాలు ఎన్ని బయటపడగలవో! ★

వెతలుపడకండి

(మొదటి పేజీ తరువాయి)

మలు మూలబడి, పంటలు దెబ్బతింటే రాష్ట్రం కోలుకునేదెపుడు? మన ప్రభుత్వ పెద్దలు ఈ వాస్తవాలను గ్రహించలేకపోతున్నారు.

ఆ సంగతి పోనీండి. ఇప్పుడు మన ఎస్. ఇ. గారు 10 తేది తర్వాత పంపుసెట్లను 'గణనీయంగా' తగ్గించవలసివస్తుందంటున్నారుగాని, అసలు రోజుకు ఒక గంటకూడా ఇవ్వలేని క్లిష్ట పరిస్థితి దాపురించినా ఆశ్చర్యం లేదనిపిస్తుంది. వ్యవసాయానికేకాదు ఇళ్ళకు మాత్రం రోజులో పన్నెండుగంటలైనా ఇవ్వగలరా అనే అనుమానం కలుగుతున్నది. రాష్ట్రావసరాలకు 3500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరమని, ఇప్పుడు 1600 మెగావాట్లుమాత్రం లభ్యమవుతున్నదని, ఎండలు ముదిరేకొద్దీ ఈ 1600 మెగావాట్లుకూడా లభ్యంకాకపోవచ్చునని విషయజ్ఞులు తమసందేహాలు వెలిబుచ్చుతున్నారు.

నెల్లూరుజిల్లా అవసరాలకు 110 మెగావాట్లు విద్యుచ్ఛక్తి కావాలి; ఇప్పుడు ఎంత సరఫరా అవుతున్నదో తెలియదు. జిల్లాలవారీగా తెలిసికోవడంకూడా సాధ్యంకాదంటారు. కాని మొన్నటివరకు రోజుకు మూడు గంటలకోతగా వున్నది నాలుగురోజుల నుండి ఐదు గంటల కోత అయింది. పోను పోను అది పన్నెండుగంటలైనా ఆశ్చర్యమేముంది? రైతులు జాగ్రత్తపడాలి; విద్యుచ్ఛక్తిని నమ్ముకొని పైరు పెడ్తే మునిగిపోతారు. అందువల్ల ఎడగారు పెట్టవద్దని, వెతలకు గురికావద్దని హెచ్చరిస్తున్నాము. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా ఇవ్వలేమంటున్నారు; మోటార్ల క్రింద సాగుచేయవద్దని హెచ్చరిస్తున్నారు. కాని బిల్లుల సంగతి ప్రస్తావించరేమి? సరఫరాఇవ్వలేకపోయినా హార్స్‌పవరుకు నెలకు పదిరూపాయల వంతున చెవులుపిండి వసూలు చేస్తారా? ఈ విషయాన్ని సూపరింటెండింగ్ ఇంజనీరుగారే స్పష్టంగా ప్రకటించాలి. సరఫరా ఇవ్వకుండా బిల్లుల వసూలుకువస్తే రైతులు తరిమి కొడతారు; ఆ ప్రమాదాన్ని కొని తెచ్చుకోకండి. ★

(6వ పేజీ తరువాయి)

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	20. 9అ.
సర్వేపల్లి రిజర్వాయరు	3. 48 అ.
నెల్లూరు చెరువు	14.05 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులుపుట్టి (క్రొత్తవి)	1600.00
మసూరి	2000.00
బి.ఆర్. 20	1600.00

శివారెడ్డి పద్యాలు

ఏ డిపార్టుమెంట్లో ఎవడు?
ఏది పార్టీమెంట్లో ఎవడు రాజసిరాదు
ఎంగ్లీషు పసునివాడు ఎన్నియూరు
ఉద్యోగస్థులమీద వుసిరేవు నువ్వు మారే
అల్లరైతే, ఎవరికెల్ల మీరు।

ఏళ్లు మాదెబ్బ ఏరోజానా ధనిజూస్తె
యుద్ధ ప్రమెంటుకోరకు యీరోజేస్తె
ఖరదండం జేసి గొంతుగోస్తారాల
దండిమూరు ఇదేమి న్యాయమంటు

ఎంతమందో మంత్రులేలారు పొయ్యారు
గ్రాంటులెన్ని కెంతగానో వారు
సహకరించినారు సాయమ్ము జేశారు
ఇంతో అంతో, నీది ఏదిగాదు।

మానెల్లూరోల మట్టిగొట్ట దలంచి
నావు స్వప్రయోజనమ్ము కొరకు
అంత్యకాలమునకు అపరబుద్ధులుబుట్టు
నన్న నుడులు అక్షరాలనిజము।

సినిమాలు

అరగులాబీపూల అందాల విరజిమ్ము
తారలైతే తనివితీరచూస్త
కవినిటొయ్యి, లేద కాసేపుగూర్చొని
లేచివస్త చంపలేసుకోని।

చదువుసామువున్న, సంగీతశాస్త్రంలో
ఆరితేరివున్న అంగసంగు
ఎంతవున్న పాతికేళ్ళు పైబడ్డాక
అందగీదు తెరపై అడమాసి।

కాంగ్రేసు

మాటుమణిగె యైకమత్యమ్ము నానాట
కాంగ్రెసోళ్లో ఏమికారణమ్ము?
అశ కాంగ్రెసంటె ఆపేక్ష చాందేంది।
తప్పుగాదు దాన్ని తరచిరాదు।

అట్టుబట్టుకోని పోట్లాడుకోవచ్చు,
గ్రూపులాడవచ్చు ప్రొద్దుటోక
ఎన్నికల్లో పేరెన్నున్న కాంగ్రేసు
అందరొకటె, పోదు బంధమీడి।

కథ కాదు
(4 వ పేజీ తరువాయి)

గెలుపులోని అసలు రహస్యం బయట పడింది. మల్లయ్య పెళ్ళాం సావిత్రి భర్త పంచిన డబ్బు దొంగనోట్లని పుకారు పుట్టించింది. ఆదేరోజు రాత్రి రంగారెడ్డి మనుషులు నకిలీనోట్లు పంచారు హరిజనవాడలో. దాంతో కొంతెం గందరగోళ పరిస్థితి ఏర్పడింది. తన భార్య చేయించిన ప్రచారం సంగతి మల్లయ్యకుకూడా తెలీదు. రంగారెడ్డి మనుషులు సావిత్రిని లోబరచుకుని మల్లయ్యకి తెలీకుండా మూడువేలిచ్చాడు. దాంతో ధైర్యంచేసి సావిత్రి భర్తకు దాటుగా దొంగదెబ్బతీసింది. పదివేల రూపాయల నకిలీనోట్లతో రంగారెడ్డి నర్సింహారెడ్డిని చావుదెబ్బ తీశాడు. హరిజనవాడలు రెండూ, ముస్లింలూ రంగారెడ్డి వైపు తిరగగంతో ఓపరిమడియలో పుల్లయ్య పుంజుకున్నాడు.

కులాలపేర, మతాలపేర, ముఠాలపేర వేసిన చెక్కల్ని ముక్కల్లోకి జరిమేశాయి ఓట్లు. ఎవరొచ్చీ పూడచెరికేసేలేదు. కుర్చీలో నిలబడ్డందుకు కూలీ దక్కితే అదే చాలు అనుకునే ఓటర్లున్నంతకాలం అభ్యర్థుల యోగ్యతా యోగ్యతల్తో పనేముంది? ఈ విషయం అటు రంగారెడ్డి ఇటు నర్సింహా రెడ్డి ఇద్దరూ గ్రహించారు. కానీ "..." వైద్యంతో సావిత్రి దెబ్బతీయగలిగింది.

ఆరాత్రి ఊళ్ళో పెద్ద మీటింగు జరిగింది. ఆ ఊరి చరిత్ర మరో మలుపు తిరిగింది. పెద్దలంతా ఉపన్యసించి పుల్లయ్యని ఆకాశానికెత్తేశారు.

హరిజనవాడంతా ఆనందోత్సాహంతో సారా ప్రవాహంలో మునిగి తేలుతూ ఉన్న అర్ధరాత్రివేళ ఉన్నట్లుండి పుల్లయ్య ఇంటిమీద బాంబులదాడి జరిగింది. ఇద్దరు గుర్తుతెలీని మనుషులు ఇంటిమీద పనిముగించి కనుమరుగై పోయారు. బాంబు దాడిలో పుల్లయ్య అక్కడికక్కడే మరణించాడు.

చెరో రెండువేలూ తీసుకుని బాంబులేసిన వాళ్ళిద్దరూ తెల్లారక ముందే తమతమ స్థానాలకెళ్ళిపోయారు.

రూపాయినోటు ఓటుని కాటేస్తే, ఓటు మనిషినే కాటేసింది. ఇదీ ఓట్ల పంచాయతీ। ★

నెల్లూరు సంగతులు
(4 వ పేజీ తరువాయి)

టెలిఫోన్ వినియోగదార్ల ఈ బాధలన్నిటిని జిల్లా వాణిజ్య పారిశ్రామిక సంఘ కార్యదర్శి రొటేరియన్ శ్రీ నామ్మిన సుబ్రహ్మణ్యం టెలిఫోన్స్ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఇ. పదివేలు దృష్టికితెస్తూ ఒక సుదీర్ఘమైన నివేదిక సమర్పించారు. స్వయంగా కలుసుకొనికూడా మాట్లాడారు. ఇటీవల రెండుమాసాలుగా సమ్మెవల్ల టెలిఫోన్లు సరిగా లేవుకాబట్టి లోకల్‌కాల్సు బిల్లులో సగం తగ్గించవలసిందని; వినియోగదారులు తాము మీటర్లు కొనితెచ్చుకుంటే వాటిని బిగించే ఏర్పాటు చేయవలసిందని; ప్రతి పదిహేను రోజులకు ఎన్నికాల్సు అయినది వినియోగదారుకు తెలిపే ఏర్పాటు చేయవలసిందని; 198 నంబరు ఎప్పుడూ జవాబే వుండదని శ్రీ సుబ్రహ్మణ్యం తన నివేదికలో పేర్కొన్నారు. ఆయన ఇంకో ముఖ్య విషయం డి. ఇ. టి. దృష్టికి తీసుక రావడానికి మరచిపోయినట్లున్నారు. ట్రంక్ కాల్ బుక్ చేస్తున్నాము; కాని తర్వాత అడిగితే బుక్ చేసినట్లు ఎక్స్ఛేంజిలో దాఖలా వుండడంలేదు. ఈ అనుభవం ప్రతి వినియోగదారుకి పలుసార్లు ఎదురవుతుంటుంది. అందే కొందరు ఆపరేటర్లు అంత నిర్లక్ష్యంగా పనిజేస్తున్నారన్నమాట. క్రింది సిబ్బందిమీద పై అధికార్లకు అదుపు లేకుండా పోయింది. ట్రేడ్ యూనియన్ పుణ్యం ఇది. ప్రజలు నరుంబిగిస్తేతప్ప ఇటువంటివి చక్కబడవు.

నామ్మినవారి నివేదికకు డి.ఇ.టి. జవాబిస్తూ రాంగ్‌నంబర్లు, బిల్లుల అబందరలవంటి వాటిని సరిదిద్దుటకు ప్రయత్నించగలనని, ఏ వినియోగదారైనా ప్రతి పదిహేను రోజులకు తన ఫోనుకు సంబంధించి మీటర్ రీడింగ్ కోరితే తప్పక తెలుపగలమని; లోకల్‌కాల్స్, ఎస్. టి. డి. కాల్స్‌కు సంబంధించి వినియోగదారులు ప్రత్యేకంగా తాము మీటర్లు కొనుక్కొని పెట్టుకోదలిస్తే అనుమతిస్తామని చెప్పినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేస్తున్నారు.

విద్యానికేతన్ వార్షికోత్సవం

పొస్టల్‌కాలనీ విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూలు వార్షికోత్సవం ఇటీవల జరిగింది. తిరుపతి సిండికేట్ బ్యాంకు మేనేజరు శ్రీ సి. రామప్రసాద్ అధ్యక్షించారు. ఎస్. వి. యూనివర్సిటీ రీడరు డాక్టర్ కె. వేనయ్య ప్రసంగించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె. హరినారాయణరెడ్డి అధ్వర్యంలో బాలల సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు ఎం.పి.శ్రీకృష్ణ, సుశీల్ రెడ్డి, టి. జయభారతిలకు మోడరన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ వి. విజయ కుమార్ రెడ్డి బహుమతులిచ్చారు. శ్రీ వి.

నాయుడుపేట సర్‌పంచ్‌గా ఎన్నికైన లయన్ క్లబ్ అధ్యక్షుడు టి. మునిరత్నంను దర్గామిట్టలోని రిటైర్డ్ ఎంప్లాయీస్ క్లబ్ సన్మానించింది. మునిరత్నంను క్లబ్‌పక్షంగా సన్మానిస్తున్న శ్రీరామమూర్తి; మధ్యలో సభాధ్యక్షులు రిటైర్డ్ జిల్లాజడ్జి కామేశ్వర రావు; కుడివైపు చివర క్లబ్ కార్యదర్శి కె. శ్రీహరి.

ధనగోపాల్‌రెడ్డి వందనాలు చెప్పారు.

నెల్లూరుకు గర్వకారణం డాక్టరు జగదీష్

వి. ఆర్. కాలేజి భౌతికశాస్త్ర అధ్యాపకుడు, సొసైటీ ఆఫ్ సైన్సు ఫర్ పీపుల్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎ. జగదీష్ కీర్తి కిరీటంలో మరొక కలికితురాయి చేరింది; లండన్ కామన్వెల్త్ ఫండ్ ఫర్ టెక్నికల్ కో ఆపరేషన్ సంస్థ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల నిపుణుడుగా ఆయన ఎంపికైనారు. డాక్టర్ జగదీష్ ఇప్పటికే యునిసెఫ్, యునెస్కో, యునిటార్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇత్యాది అంతర్జాతీయ సంస్థలలో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల నిపుణుడుగా వున్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రత్యామ్నాయ యింధన వనరుల ఏడు కమిటీలలో, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యామ్నాయ ఇంధనవనరులకమిటీలలో డాక్టర్ జగదీష్‌సభ్యుడు. ఆయనతెబ్బైకి పైగాపరిశోధన పత్రాలను అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించారు. అమెరిక, ఇంగ్లండ్, నెదర్లాండ్స్, కెనడా, ఇటలీ, పశ్చిమజర్మనీ ఆస్ట్రియా, ఫిలిప్పీన్స్ తదితర దేశాలలో జరిగిన ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సదస్సులలో పాల్గొన్నారు. పాండుచ్చేరి కేంద్రవిశ్వవిద్యాలయంలో నెలకొల్పనున్న ప్రత్యామ్నాయ ఇంధన వనరుల కేంద్ర ప్రణాళికను రూపొందించే ఉన్నతస్థాయి కమిటీలలో ఆయన సభ్యుడు, అంతగాక కావలి జవహర్ భారతి అకడమిక్ కౌన్సిల్‌లో ఆయనను సభ్యుడుగా ఎంపికచేశారు.

ప్రత్యామ్నాయ యింధన వనరుల రంగంలో డాక్టర్ జగదీష్ చేస్తున్న కృషి బహుధా ప్రశంసనీయం. నెల్లూరుకుగర్వకారకుడీయన.

సామూహిక ఉపనయనాలు

బాలాజీనగర్ బ్రాహ్మణ సేవాసంఘం వారు సీతారామమందిరంలో ఇటీవల సామూహిక ఉపనయనాలు నిర్వహించారు. శ్రీ అవధానం వెంకటసుబ్బునరసయ్య ప్రధాన పురోహితుడుగా 26 మంది వటువులకు ఉపనయనం జరిపించారు.

జిల్లా న్యాయవాది గుమాస్తాల సమితి

జిల్లా న్యాయవాది గుమాస్తాల సమితి మొన్న 26 తేదీ క్రొత్తగా ఏర్పాటైంది. అధ్యక్షుడుగా శ్రీ గుర్రపల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా జి. పాండురంగారావు ఎన్నికైనారు. ★

పంచాంగం

తమిళ సంవత్సరాది

13 తేది బుధవారం తమిళ సంవత్సరాది
సూర్యుని మేషసంక్రమణము

ఏప్రెల్ నెల తిథులు

9 శని సప్తమి ఉ 10-56 గం. వ.
10 ఆది అష్టమి ఉ 8-52 గం. వ.
11 సోమ నవమి ఉ 6-38 గం. వ.
కొరవ దశమితిథి
12 మంగళ ఏకాదశి రా 1-40 గం. వ.
13 బుధ ద్వాదశి రా 12-26 గం. వ.
14 గురు త్రయోదశి రా 8-49 గం. వ.
15 శుక్ర చతుర్దశి రా 6-50 గం. వ,
—స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఏ.

మద్రాసు నిర్మాతలకు తెలుగు సబ్సిడీ వరం-తలకోన!

''భార్యా భర్తల భాగోతం''లో అశ్విని, రాజేంద్రప్రసాద్

(మద్రాసు సినిమా వార్తలు)

కొందర్ని దర్శకుడు రంగనాథ్‌ను హీరోగా పరిచయం చేసినప్పుడే మరికొందరు నటులు కూడా దర్శకులుగా హీరోగా ఎందుకు చిత్రీకరించకూడదన్న తలంపు కల్గింది. అలాంటి వారిలో గిరిబాబు కూడా ఒకరు. ఆయన దర్శకుడు బోసుబాబు హీరోగా ''ఇంద్రజిత్'' అనే కౌబాయ్ చిత్రాన్ని తీస్తాడట. తనే డైరెక్టరు కూడా. జూన్ నుండి తలకోనలో షూటింగ్ జరుగుతుంది.

మద్రాసులో ఉంటూనే ఆంధ్ర రాష్ట్రంలో చిత్రాలను తయారుచేయాలనుకున్న వారికి తలకోన ఒక వరం లాంటిది. సికింద్రాబాద్‌కో, విశాఖపట్నానికో వెళ్లి చిత్రం నిర్మించాలంటే బోలెడు ఖర్చవుతుంది. మద్రాసుకు దగ్గర్లోనే ఉంది తలకోన. అక్కడ చిత్రాన్ని తీస్తే సబ్సిడీ కూడా వస్తుంది. ఈవిధంగా హైదరాబాద్‌కు మకాం మార్చకుండా కొందరు నిర్మాతలు మనరాష్ట్ర బార్డర్‌లో చిత్రాలు తీస్తున్నారు.

మద్రాసులో భవనాలు కట్టుకున్న నిర్మాతలుగాని, దర్శకులుగాని ఓ పట్టాన మద్రాసును వదిలి వెళ్లగలరా?

సన్మానమా? అవమానమా?

సన్మానానికి వెళ్లే తారలెవరైనా చాలా [illegible] ప్రవర్తించకపోతే [illegible] తప్పదు. ఈ విషయమే ఇటీవల ఒక కేరక్టర్ ఆర్టిస్ట్‌కి అనుభవమైంది. ఆ నటుడ్ని వారి ఊళ్లకు ఆహ్వానిస్తే వెళ్లాడు. సన్మాన కార్యక్రమం జరిగాక అక్కడి పెద్దలను 'మందు' అడిగాడు. వాళ్ళు తెప్పించి ఇచ్చారట. ఆ తర్వాత వాళ్ళని 'మగువ' కూడా అడిగాడట. దాంతో కోపోద్రిక్తులైన ఆ పెద్దలు, ఆ నటుడికి దేహశుద్ధి చేశారు. ఆ నటుడు అంతటితో బుద్ధి తెచ్చుకోక మద్రాసులో కూడా అలాగే మితిమీరి ప్రవర్తించాడు. మద్రాసులో కూడా అదే విధంగా శాస్తి జరిగింది.

విడిపోయిన జంట

[illegible] కుటుంబానికి చెందిన వ్యక్తి. [illegible] నృత్య దర్శకుడు. [illegible] దర్శకుని [illegible] నటి. [illegible] ప్రేమించుకున్నారు; పెళ్లి చేసుకున్నారు. ఇద్దరూ [illegible] కనిపిస్తూండేవారు. ఇటీవల వారిద్దరి మధ్యలో ఏ కారణాలో [illegible], ఇద్దరూ విడిపోయారు. ఇది వారి సన్నిహితులు చాలా మందికి బాధ కల్గించినా - ఒకరిద్దరికి సంతోషం కల్గించకపోలేదు. త్వరలోనే [illegible] మరో మనువు చేసుకోవటం తథ్యం అంటున్నారు.

''[illegible]''లో అర్జున్, అర్చన

పగ ప్రతీకారం పాతఫార్ములాకు కొత్త తళుకులతికించిన చిత్రం

ఇంద్రధనుస్సు

చిత్ర సమీక్ష

★

గిద్దలూరు గోపాలరావు

వానజల్లులో ఒక్కోసారి రంగురంగుల ఇంద్రధనుస్సు విరుస్తుంది. ప్రేమవెల్లువలో తడిసి ప్రేమజీవులకు పెళ్ళి వరమౌతుంది. ఇంద్రధనుస్సు ఆకాశవీధిలో రంగ వైభవంగా కలకాలం వెలుగొందాలనుకుంటుంది. అలాగే తమ దాంపత్య జీవన రంగంలో ఎల్లకాలం నవ వసంతం కావాలనుకుంటారు ప్రేమజీవులు. ప్రకృతిలోని ఆ సూక్ష్మమైన పరిణామాలవల్ల ఇంద్రధనుస్సు మరు నిమిషంలో అదృశ్యమవుతుంది. అలాగే సమాజంలోని విషసర్పాల మూలంగా కొందరి దాంపత్య జీవితాలు అనతికాలంలోనే పతనమవుతాయి. ఈ పోలికమీద అల్లిన కథాచిత్రమే ''ఇంద్రధనుస్సు''.

మలయాళ చిత్రం ''నెరకుట్టి'' ఆధారంగా పి. శ్రీనివాసరావు తెలుగులో 'ఇంద్రధనుస్సు' నిర్మించాడు. కథా రచయిత డెన్నిస్ జోసెఫ్.

రవివర్మ (రాజశేఖరం) ఒక మోడల్ అడ్వర్టైజింగ్ కంపెనీ యజమాని. విజయ (జీవిత) గాఢంగా ప్రేమించి పెళ్ళి చేసుకుంటారు. ఆమెను మోడల్‌గా కూడా ఉపయోగిస్తుంటారు. తమ దాంపత్య జీవితం మూడు పువ్వులు ఆరు కాయలు కావాలనుకుంటారు రవివర్మ. కాని భార్య హత్య చేసిన నేరం క్రింద రవివర్మకు ఉరిశిక్ష పడుతుంది. జర్నలిస్టుగా పనిచేస్తున్న విజయ చెల్లెలు అరుణ ([illegible]) రవివర్మపై కక్ష బూనుతుంది. పోలీసు జైలు అధికారిగా రవివర్మ మిత్రుడిగా, హంతకుడిగా పట్టించి ''రవివర్మ యదార్థగాథ'' సీరియల్ వ్రాస్తుంది. రవివర్మ జైలునుంచి తప్పించుకొని అసలు హంతకుణ్ణి పట్టుకోవటానికి ప్రయత్నిస్తాడు. రవివర్మ కంపెనీలో కెమెరామేన్‌గా పనిచేస్తున్న [illegible] లేదని ఆమెను హత్య చేస్తాడు. అసలు హంతకుణ్ణి చూపెట్టి తన నిర్దోషిత్వాన్ని నిలబెట్టుకుంటాడు రవివర్మ. కాని, తాను గాఢంగా ప్రేమించిన తన భార్యను చంపినందుకు ప్రతీకారంగా వానిని చంపి ఈ పర్యాయం దోషిగా జైలుకు వెళ్తాడు రవివర్మ.

ఒక విధంగా ఈ కథ పగ, ప్రతీకారంతో కూడుకున్నదే. పగ, ప్రతీకారాలతో కూడుకున్న కథలను కొత్తపంథాలో వ్రాయడంలో అందెవేసిన చేయి అనిపించుకున్నాడు మలయాళ రచయిత డెన్నిస్ జోసెఫ్. ఈ కోవలోనే ఇతని కథ ఇదివరలో ''అంతిమతీర్పు'' చిత్రంలో చూశాం. ఈ రచయితను ఒక విషయంలో తీవ్రంగా ఎదిరించవలసివుంది. ఇతను జర్నలిస్టులను కించపరిచే విధంగా ఆ పాత్రలను రూపొందిస్తున్నాడు. ''అంతిమతీర్పు''లోని జర్నలిస్టును పగ ప్రతీకారంతో మామూలు హంతకుడిగా చూపాడు. ఇప్పుడు ఈ చిత్రంలోని మహిళా జర్నలిస్టును హంతకురాలిగా కాకపోయినా అంతకంటే అసహ్యంగా చూపాడు. పోలీసులు, కోర్టుకు [illegible] పరిశోధించను [illegible] జర్నలిస్టుకు అవసరమైన [illegible]. పత్రికాధిపతులుగా పేరుపొందిన ఆ జర్నలిస్టు, రవివర్మ తన చెల్లెల్ని హత్య చేశాడన్న కోపంతో [illegible] పగబూని, పోలీసులైలు అధికారంగా రవివర్మను [illegible] వ్రాయటం తెలివితక్కువ. తీరాచూస్తే రవివర్మ నిజంగా హంతకుడుకాదు. ఇలా పగతో తప్పుడు వ్రాతలు వ్రాసే జర్నలిస్టును ఇందులోనూ చూపాడు రచయిత. ఈ రచయితను ఇలా వదిలేస్తే లాభంలేదు.

కొత్త దర్శకుడు కె. రంగారావు కొన్ని దృశ్యాలను గొప్పగా చిత్రించాడు. జైలు నుంచి తప్పించుకున్న రవివర్మ పోలీసు కాల్పులతో రక్తం కార్చుకుంటూ జర్నలిస్టు అరుణ వద్దకు వస్తాడు నిజం చెప్పేందుకు. ఆమె ఒక లేడీడాక్టర్ (మేనక) ఇంట్లో వుంటుంది. రవివర్మను చూసిన అరుణ ఆ నేరస్తుని పోలీసులకు అప్పగించటం న్యాయమంటుంది. అపాయంలో వున్న వ్యక్తిని ఆదరించడం మానవత్వం మంటుంది డాక్టర్. ఈ సన్నివేశం పటుత్వంగావుంది. తాను నిర్దోషినని రవివర్మ, జర్నలిస్టును ఒప్పించిన విధానంకూడా బాగుంది. తన భార్యను చంపిన కెమరామేన్ని చంపి, పగతీర్చుకొని నిజమైన హంతకుడిగా పోలీసుకు లొంగిపోవటం పతాకస్థాయి నందుకుంది. ఇలా ఇంకా కొన్ని సన్నివేశాలు దర్శకుని నేర్పును రుజువు చేసేవిగావున్నాయి. ఈ దర్శకునికి మంచి భవిష్యత్తు వుంది.

రవివర్మ పాత్రలో, మొదట్లో అమ్మాయిలను ప్రేమించే వలలో ఇరికించే వ్యక్తిగాను, అసలు భార్యను అమితంగా ప్రేమించే గొప్ప వ్యక్తిగాను, రాజశేఖర్ బహు చక్కగా నటించాడు. జీవిత, [illegible], మేనక నేర్పుగా నటించారు. అరవింద్ [illegible]. ఆలీసు [illegible] మల్లికార్జునరావు కొంత హాస్యం ఒలకబోశాడు.

ఆత్రేయ మాటలు, పాటలు బాగున్నాయి. రాజ్-కోటి సంగీతం కమ్మగా వుంది. [illegible]

తమిళంలోనూ రాజకీయ సినిమాలు

కాంగ్రెస్‌నుండి విడిపోయి కొత్త ప్రాంతీయ పార్టీనిస్థాపించిన శివాజీగణేశన్ తెలుగులో లోగడ తయారైన కొన్ని రాజకీయ వ్యంగ్య చిత్రాలను చూశాడట. తమిళనాడులోవచ్చే మే నెలలో మధ్యంతర ఎన్నికలు జరిగే సందర్భంగా తన రాజకీయ ప్రచారానికి మద్దతుగా ''ఎన్ తమిళ్-ఎన్ మక్కళ్'' (నా తమిళం-నా ప్రజలు) అనే సంచలనాత్మక చిత్రనిర్మాణానికి పూనుకున్నాడు. తానే ప్రధానపాత్రధారి; [illegible] రాజా మ్యూజిక్ డైరెక్టరు.

కోడి రామకృష్ణ ''భారత్ బంద్''

నిత్యజీవితంలో ప్రజలు ఎదుర్కొనే అనేకానేక సమస్యలను ప్రతిబింబిస్తూ ''భారత్ బంద్'' అనే ఒక కొత్త తరహా చిత్రం తయారు కాబోతుంది. కోడి రామకృష్ణ దర్శకుడు. డాక్టర్ రాజశేఖర్ హీరో, హీరోయిన్‌తోసహా మిగిలా నటీనటులంతా కొత్త వారేనట. ★

పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

కుంకు స్థానం ఇవ్వవలసిన సమయం ఇది. ప్రత్యేకిన ప్రతిష్ఠ గల కాంగ్రెస్‌సంస్థ శక్తిహీనం కావడానికి, నిన్నమొన్నటివరకు వ్యక్తిగత పార్టీయైన తెలుగుదేశం శక్తి సంపన్నంగా వుండడానికి కారణాల్లో ఒకటి. కాంగ్రెస్‌ను ముసలివాళ్ళు వదలక పోవడం; తెలుగుదేశంలో యువకులకు చెప్పు స్థానం లేకపోవడమేనని నా అభిప్రాయం. కృష్ణమూర్తిగారు కోరినంత పెద్ద్య; కాని ఓబేపల్లి నిరాదరించినంత ఉదాసీనంగా వుండేది.

ఇక్కడకూడ మంచి ఉదాహరణముగా డాక్టరు పి. మోహనకృష్ణ ఎన్నికైనారని విని నాకు ఆశ్చర్యం కలిగింది. ఆయన గౌరవప్రదమైన వృత్తిపరంగానే కాదా చదివిన ఎం.బి., బి.ఎస్. డాక్టరు. ఏ శాసనసభ్యత్వం వంటి వున్నతపదవిని ఆకాంక్షించవలసినవారు; అటువంటి వారు ఫలకు పోవలసినవారు. తిక్కన కవిమ్మత్తు వుండవలసిన ఇటువంటి యువకులు ఇతర చిన్నపదవికి పోల్చదగిన పరిస్థితి మారాలి. ఈ చిన్నపదవికి పోల్చిన ఇటువంటి పెద్దలు ఇంకెంతమంది వున్నారోమరి!

రమేష్‌రెడ్డికి ఒక సూచన

మా సిటీ ఈ సమస్య రావణాసురుని కాష్టం కావడమేకాదు, కుళ్ళిపోయిన ప్రాత గాయంవలె కంపుకొడుతున్నది. ఈ సమస్య మునిసిపల్ కౌన్సిల్‌లో ఎన్నిసార్లు చర్చకు రావడం ఎన్నిసార్లు నిర్ణయాలు జరగడం ఎన్నిసార్లు వాయిదాలుపడడం ఎన్నిసార్లు ఎంత రభసజరగడం ఎన్నిసార్లు ఎందరు పరస్పరం దూషించుకోవడం వినడానికే ఓరగాలేదు? మొన్న కౌన్సిల్‌లో ఛైర్మను, ఎక్స్ అఫిషియో సభ్యులైన ఎం.ఎల్.ఎ.ల మధ్య ఘర్షణ ఎవరికి గౌరవం? మూలకొం సమ్మగారిపట్ల అందరూ నోట్లో నాలుక లేనివాళ్ళ పూటారా? తిట్టే తిట్టించుకోవడం ఏమిగౌరవం? ఎవరికి గౌరవం? ప్రివిలేజి మోషన్ తెస్తే తేవచ్చు; దానికి అవకాశం వుందోలేదో అనుమానం; కాని పోయిన పరువు మళ్ళీవస్తుందా? మార్కెట్ సమస్యను పరిష్కరించలేదనో, మరేదనో ఈ ఛైర్మన్ను ఈ కౌన్సిల్‌ను నిందించేవారు, గతంలో తాము ఏమిచేశామని ఒకసారి తమ అర్హతలను ప్రశ్నించుకోవలసిన అవసరం లేదా? పార్టీరహితంగా ఆలోచించవలసిన పౌరసమస్య కాబట్టి నేనిలా వ్రాస్తున్నాను; దయచేసి మరోవిధంగా భావించకండి.

ఛైర్మన్ రమేష్‌రెడ్డి గారికి నాదొక సూచన: మార్కెట్ సమస్యకు సంబంధించినంతవరకు నేను తెలుగుదేశంవాణ్ణే అనే సంగతి మరచిపోండి; శ్రీ వి. సుబ్బారెడ్డి గారుగాని లేక ఆ నాడు ఇంతా కౌన్సిలర్లు గాని కాంగ్రెస్ వాదులని, మీకు విరోధులని విషయం విస్మరించండి. అందరం సింహపురి పౌరులం; ఈ సమస్య పార్టీ కుల మత వర్గ రహితంగా పౌరులందరికీ సంబంధించినది; మూడు లక్షల జనాభా కలిగి గర్వించదగిన చరిత్ర గలిగిన ఈ నగరానికి ప్రథమ పౌరుడయ్యే మహద్భాగ్యం పిన్నవయస్సులో రమేష్‌రెడ్డికి లభించింది. పౌరులమైన మనంగాని, ఛైర్మన్ అయిన రమేష్‌రెడ్డిగాని ఈ విశాలభావంతోనే ఈ సమస్యను పరిశీలించాలి, పరిష్కరించాలి. దానికి మార్గం టవున్‌లోని అన్నివర్గాలకు అన్ని ప్రాంతాలకు చెంది రాగద్వేష రహితంగా చర్చించి, సరైన సలహా ఇవ్వగలిగిన పెద్దలను సమావేశపరచి అన్నికోణాల నుండి అందరికీ అనుకూలంగా ఈ సమస్యను పరిశీలించి ఒక నిర్ణయాన్ని తీసుకొని తదనుగుణంగా చర్యలు తీసుకోవడం బాగుంటుంది. ఈ సమావేశానికి మాజీ ఛైర్మన్లను, టవున్‌లోవుండే మాజీ-ప్రస్తుత శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, పాత-కొత్త కౌన్సిలర్లు వగైరా అందరినీ పిలవవచ్చు. దీనివల్ల రమేష్‌రెడ్డి అంతస్తు పెరుగుతుంది; సమస్య సర్వజనామోదంగా పరిష్కారమవుతుంది. వెంటనే ఇటువంటి సమావేశాన్నొకదానిని ఏర్పాటు చేయవలసిందిగా ఆయనకు నా సూచన.

ఏమంత్రికి మూడుతుందో

(2 వ పేజీ తరువాయి)

చేసుకొనిపోయే శ్రీ అశోక్‌గజపతిరాజుకు ఇది చాలా బాధ కలిగించిందని అంటున్నారు.

శ్రీ వసంతనాగేశ్వరరావును కూడా అనుమానితుల జాబితాలోకి చేర్చినప్పటికీ, ముఖ్యమంత్రి ఏమాత్రం పసిగట్టినట్లు తెలిసినా శ్రీ నాగేశ్వరరావు వెంటనే ఆయనకు చేవదలుగా సరెండరవుతారని ఆయనను సన్నిహితంగా ఎరిగినవారంటున్నారు.

ఇకపోతే మంత్రివర్గంలో అనుమానితులతోపాటు మాజీ కాంగ్రెస్ వాదులను వదల్చుకోవడానికి, అసెంబ్లీ సమావేశాలు ఏడవ తేదీన ముగిసినతర్వాత పెద్దఎత్తున విస్తరణ పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం చేపడతారని తెలిసింది.

శ్రీ రామారావు ప్రభుత్వానికి గండాలుగా పేర్కొన్న సమస్యలు, గతంలో ఎన్నో దూదిపింజలుగా తేలిపోయాయి. మరికొన్ని క్లిష్టమైన విపత్తులను ఆయన అధిగమించారు. అయితే ఈసారి పార్టీని, ప్రభుత్వాన్ని వేధిస్తున్న సమస్యల తీరు వేరేవుంది. ఏప్రెల్‌నెల అంటే ప్రభుత్వానికి గడ్డుసమస్యలేనని రాజకీయవర్గాలవారు, జ్యోతిష్యులుచేస్తున్న ప్రచారాలు ఒకటి, అరా ఇప్పటికే నిజమైనందువల్ల ఏమి జరుగబోతుందోననే భయం తెలుగుదేశం నాయకుల గుండెల్లో గూడుకట్టుకున్నది.

కొత్త సర్పంచ్‌లు

(1 వ పేజి తరువాయి)

సంగం మండలం

అన్నారెడ్డిపాళెం: బీమలాటి వెంకయ్య; చెన్నవరప్పాడు: పెద రమణయ్య; శ్రీనివాసులు; దువ్వూరు: ఆలమూరి చంద్రశేఖర రెడ్డి; గాంధీజనసంఘం: ఎం. వెంకట సుబ్బయ్య; జంగాలకాండ్రిగ: మంచాల శేషయ్య; కోలగట్ల: అల్లూరు లక్ష్మీనరసారెడ్డి; కొరిమెర్ల: వి. వెంకటనారాయణ; నాగ రం: జక్కా రామచంద్రారెడ్డి; పడమటిపాళెం: మేకల బలరామయ్య; సీలాయపాళెం: వడ్లమూడి నరసయ్య; పడమటి పాళెం: కోటిరెడ్డి గోపాలరెడ్డి; పెరమన: ఇనుగంటి వెంకటశేషారెడ్డి; సంగం: కంభర్ల సుధాకర్‌నాయుడు; సిద్దీపురం: పెమ్మసాని గిరిప్రసాద్‌నాయుడు; తలుపూరుపాడు: షేక్ పీరుసాహెబ్; తరుణవాయి: ఇండ్ల పెంచలయ్య; వంగల్లు: వేజెండ్ల పీరారెడ్డి; వెంగారెడ్డిపాళెం: సిద్దంవరసయ్య.

బోగోలు మండలం

అల్లిమడుగు: కాపోలు పోతురాజు; అనంతబొట్లవారి కండ్రిగ: ఎన్. పుల్లయ్య; బిట్రగుంట: కరటం పార్థసారధి రెడ్డి; బోగోలు: టి. పెంచలయ్య; చెన్నారాయునిపాళెం: పొన్నపూడి సోమిరెడ్డి; జక్కేపల్లిగూడూరు: బుర్రా ఓబుల్‌రెడ్డి; జువ్వలదిన్నె: యు. వెంకటసుబ్రహ్మణ్యం; కోవూరుపల్లి: బి. శ్రీనివాసులురెడ్డి; ముంగమూరు: బి. వెంకారెడ్డి; నాగులవరం: కండ్రరామానాయుడు; సిద్దవరపు వెంకటేశపాలెం: బి. రాధాకృష్ణ; సుందరగిరి వారికండ్రిగ: నంబులశెట్టి వెంకయ్య; రాపూరు: ఎ. లక్ష్మీనారాయణ; దేవాయపల్లిపాళెం: వంటి రామయ్య; తమ్మసముద్రం: దుగ్గుంట రామయ్య; విశ్వనాధరావుపేట: సుందరరామమూర్తి.

దగదర్తి మండలం

అనంతవరం: కాకాని సుబ్బయ్య; బోడగుడిపాడు: బత్తుసుబ్బులునాయుడు; చౌటపుత్తేడు: రేపూడి కొండయ్య; చెన్నూరు: ఆకం ప్రసాదరావు; దగదర్తి: వవ్వం వెంకటరమణ; దామవరం: బలా వెంకటసుబ్బయ్య; ధర్మవరం: కుందా పెదరమణారెడ్డి; మంతిగం: వేలం రమణయ్య; కాట్రాయపాడు: గంగవరపు వెంకటేశ్వర్లు; కొత్తపల్లికవుడుగుంట: కొండూరు వెంకారెడ్డి; మనుబోలుపాడు: ముద్దికాయల మాలకొండయ్య; పెదపుత్తేడు: బాలం కొండయ్య; రంగసముద్రం: ఎం. డి. నజీర్ అహ్మద్; తడకలూరు: వంగల నారాయణరెడ్డి; తిరుపతిపాడు: నలగట్ల మాలకొండయ్య; తురిమెర్ల: అల్లం వీరరామయ్య; ఉలవగుంటపాళెం: మందు వెంకటరమణయ్య; ఉలవపల్లి: కురుముల వెంకులు; వెలుపోడు: ఇస్సంరెడ్డి వెంకటేశ్వర్లు; ఎలమరిపాడు: ఎస్. వి. రసూల్.

కావలి రూరల్

అమ్మదాలదిన్నె: ఉప్పల వెంకటస్వామి; అనెమడుగు: పాలిరెడ్డిబసిరెడ్డి; అన్నగారిపాళెం: పులి వెంకటేశ్వర్లు; బసవపురం: శేగా తిరుపాల్‌రెడ్డి; చలంచెర్ల: వడుపూరి శాస్కరరావు; చెంచుగానిగానిపాళెం: జూపలి రామపురం; చెన్నాయపాళెం: చింతంబోయిన కోటయ్య; గౌరవరం: మేదరమెట్ల శ్రీరాములురెడ్డి; కొత్తపల్లి: రావినూతల ప్రకాశం; లక్ష్మీపురం: బిర్రి ముసలయ్య; మద్దూరుపాడు: కొమరగిరి సుబ్బులు; మన్నంగిదిన్నె: డి. శ్రీహరిరావు; ముసునూరు: ఎం. జనార్దనరెడ్డి; రుద్రకోట: బట్ల మాలకొండారెడ్డి; సర్వాయపాళెం: గుడిపల్లి నారయ్య; శ్రీపురం: ఉన్నె కొండయ్య; తాళ్ళపాళెం: ఎం.

కప్పరదాళ: తుమ్మలపెంట: పొదమర్తి రామయ్య.

జలదంకి మండలం

అన్నవరం: పూసాటి కోటారెడ్డి, బ్రాహ్మణక్రాక: బేవర వెంకటరమణారెడ్డి; చామదల: మద్దూరు వాసుదేవరావు; చిన క్రాక: యూదాల మాల్యాద్రిరెడ్డి; చౌడవరం: గువ్వల వెంకట్రామిరెడ్డి; గట్టుపల్లి: గొర్తిపాటి కామసుందరనాయుడు; గోపన్నపాళెం: గంగవరపు రామిరెడ్డి, జలదంకి: డి. దశరథరామిరెడ్డి, జమ్మలపాళెం: కె. దశరథరామిరెడ్డి; కమ్మవారిపాళెం: కమ్మినేని వెంకయ్య, కేశవరం: ఎల్. చిన కొండయ్య; కొత్తపాళెం: గునుపాటి రాఘవరెడ్డి, కృష్ణంపాడు: పెంచేని కొండారెడ్డి; లింగరాజు అగ్రహారం: పోలూరు హరనాథయ్య; సోమవరప్పాడు: కొండూరు రమణారెడ్డి; వేములపాడు: కరిమెర్ల ఓబయ్య.

కలిగిరి మండలం

అనంతపురం: వి. రామలింగారెడ్డి; చిన అన్నలూరు: ఆవుల వెంకటసుబ్బారెడ్డి; దూబగుంట: రమణయ్య; గంగిరెడ్డిపాళెం: ఎ. మాలకొండారెడ్డి; గుడ్లదొన: వి. ప్రసాద్; గుడ్లదొనకుంట్ల: రంగారెడ్డి; కలిగిరి: వి. బలరామిరెడ్డి; కావలిముస్తాపురం: ఎం. జనార్దననాయుడు; క్రాకుటూరు: డి. వరసారెడ్డి; కృష్ణారెడ్డిపాళెం: గంగపట్ల కొండయ్య; కుమ్మరకొండూరు: ఎస్. పుల్లారెడ్డి; లక్ష్మీపురం: గొట్టిపాటి కామసుబ్బయ్యనాయుడు; పరికోట: ఎన్. తిరుపాలయ్య; పెదకొండూరు: కె. శంకరయ్యనాయుడు; పోలంపాడు: బి. గోపాల్; రావులకొల్లు: పి. మాలకొండయ్య; సిద్దనకొండూరు: ఓ. రామచంద్రయ్యనాయుడు; తెల్లపాడు: వెంకటేశ్వర్లు; వీరనకొల్లు: ఆర్. రంగనాయకులు; ఏపినాపి: బలా రమణయ్య; ఎరుకలరెడ్డిపాళెం: మునగాల పెదరత్తయ్య; వెలగపాడు: బేకూరి నరసింహనాయుడు.

కొండాపురం మండలం

చీమవరప్పాడు: కె. మస్తానయ్య; చింతలదీవి: ఓరుగంటి కొండయ్య; గానుగపెంట: ఎం. మాలకొండయ్య; గరిమెనపెంట: పి. నరసింహారెడ్డి; గొట్టిగుండాల: కలం మాల్యాద్రి; గొట్టిగుండాలపాళెం: మొనపల్లి చిన మాలకొండయ్య; గుడవల్లూరు: పోతినేని మాలకొండయ్య; ఇస్కదామెర్ల: ఏలూరు వెంకటేశ్వర్లు; కొమ్మియారం: చిన్నయ్య; మర్రిగుంట: దార్ల రామవులు; నేకునాంపేట: పైడి అంకులు; పార్లపల్లి: మామిళ్ళపల్లి రామమూర్తి; రేణమాల: జనకొల్లు సుబ్బరామిరెడ్డి; సాయిపేట: దామా వెంకట రెండు నరసింహయ్యనాయుడు; సత్యవోలు: గద్దెకొండయ్య; సత్తిపాళెం: టి. ఆదినారాయణ; తూర్పుఎర్రబల్లి: జి. వీరాస్వామి; తుమ్మలూరు: పీర; పల్లి వెంగయ్య; వెలిగండ్ల: గుంటుపల్లి రామమోహనరావు.

వింజమూరు మండలం

అరవీటి కొట్టేపురం: గార్ల కృష్ణారెడ్డి, బత్తాయిపురం: డి. లక్ష్మీనరసారెడ్డి, చాకలికొండ: ఆకోలు నరసింహులు, జనార్దనపురం: కలారి వెంకటేశ్వర్లు; కాటేపల్లి: వి. ఆంజనేయులు; నందిగుంట: నల్లకాలకొండయ్య; రావిపాడు: గంగపట్ల బలరామయ్య, శంకవరం: బోగిరెడ్డి వెంకటేశ్వర్లు, తుటుకూరు: పోలంకి చెన్నయ్య, వింజమూరు: పి. నాగిరెడ్డి; సుబ్బెమడుగు: ఎల్. పెంచలయ్య.

దుత్తలూరు మండలం

బ్రహ్మేశ్వరం: ఎ. పెదవెంగయ్య; బోసివారిపల్లి: రామిరెడ్డి ఓబులరెడ్డి; బ్రహ్మేశ్వరం: మూరి రమణారెడ్డి; దుత్తలూరు: కె. వెంకటేశ్వరరెడ్డి; కొత్తపేట: వడ్డన పుల్లయ్య; నందిపాడు: పల్లవరేని పెదవెంకటేశ్వర్లు; నర్రవాడ: పి. పెదఅంకయ్య; పాపంపల్లి: నరవి మాలకొండారెడ్డి; రాచవారిపల్లి: బి. లక్ష్మీరెడ్డి; రెడ్డిదిన్నె: కోలోసు వెంగయ్య; సోమలరేగడ: మల్లవరపు జయరామిరెడ్డి; తెడ్డుపాడు: ఎం జాకబ్; తిమ్మాపురం: కుంకు వెంకటయ్య; వెంగనపాళెం: వడ్లమూడి శ్రీనివాసులు; వెంకటంపేట: టి. వెంకటస్వామిరెడ్డి; ఏరుకొల్లు: వడ్లమూడి వెంకటేశ్వరరావు.

వరికుంటపాడు మండలం

దక్కనూరు: పూండ్ల రంగా; జనత్తేశ్వరపురం: మారం గంగయ్య; ఇస్కపల్లి: గంగవరపు వెంకటేశ్వరరావు; జడదేవి: గుర్రం రామయ్య; గువ్వాడి: మైనంపాటి నరసింహులు; కాంచెరువు: మండలపు నరోజనమ్మ; మహమ్మదాపురం: లోకసాని పెదవెంకటస్వామి; నార్త్ కొండాయపాళెం: కుమ్మర చినవెంకయ్య; నార్త్ కృష్ణంరాజుపల్లి: కోటిపాటి వెంకటసుబ్బరాజు; పామూరుపల్లి: బత్తిన వెంకటనారాయణ; రామాపురం: ఆవులతిరిపాలు; తిమ్మారెడ్డిపల్లి: ఆదిరెడ్డి నాగిరెడ్డి; తోట్లచెరువుపల్లి: ఎస్. కె. అబ్దుల్లా; తూర్పుబోయమడుగుల: పావులూరి కుమయ్య; తూర్పురొంపిదొడ్ల: కాకి పెదకొండయ్య; తూర్పుదెన్నంపల్లి: బంకా అబ్రహాం; వరికుంటపాడు: చెంచల మాలకొండయ్య; వేంపాడు: కాకర్ల నాగయ్య; ఎర్రంరెడ్డిపల్లి: ఆర్. చిననాగయ్య, పెద్దిరెడ్డిపల్లి: పువ్వాడ నాగయ్య; విరువూరు: మూలం వెంకట సుబ్బారెడ్డి.

మర్రిపాడు మండలం

అల్లంపాడు: షేక్ ఇమామ్ సాహెబ్; చీమవరం: అంబటి శ్రీనివాసులు; బ్రాహ్మణపల్లి: ఎన్. వెంకటసుబ్బారెడ్డి; బూదవాడ: వై. వెంకటయ్య; చిలకలపాడు: బొసల కృష్ణారెడ్డి; చినమాచనూరు: టి. ఓబులరెడ్డి; చుంచులూరు: బి. నరసయ్య; ధర్మారావు చెరువుపల్లి: దేవరాల యానాదయ్య; ఏపిలగుంట: ఎస్. వేములరెడ్డి; ఇర్లపాడు: జి. తిరుపాలయ్య; కంపసముద్రం: జి. పట్టాభిరామిరెడ్డి; కండ్రిగ: మందవ సుబ్బయ్య; కేతుగుంట: ఎం. పెంచలయ్య; ఖాదర్‌పూర్: అన్నవరపు కృష్ణారెడ్డి; మర్రిపాడు: కె. వెంగయ్య; నాగినేనిగుంట: బి. రామచంద్రారెడ్డి; నందవరం: షేక్ అబ్దుల్లా; పంపలే నాయుడుపల్లి: మన్నెం ఓబులరెడ్డి; పల్లవోలు: చంద్రశేఖరయ్య; పొంగూరు: అన్నపురెడ్డి రామయ్య; సింగనపల్లి: ఆర్. వెంకటసుబ్బారెడ్డి; రాజోలు: మందాల వెంకటయ్య; పెగళ్ళపాడు: గొర్లపేట మాలకొండయ్య; రామానాయుడుపల్లి: మన్నెం పిచ్చయ్య.

ఉదయగిరి మండలం

అప్పసముద్రం: పల్లిక నరసారెడ్డి; ఆర్లపడియ: సంగర రామకృష్ణారెడ్డి; బండగానిపల్లి: చింతగుంట పాపయ్య; దాసరిపల్లి: సయ్యద్ సిద్దిక్; గంగులవారిచెరొపల్లి: మురళిల రామలక్ష్మయ్య; గంగులవారి చెరువుపల్లి: జి. నరసింహరాజు; గన్నేపల్లి: దారపనేని కోటయ్య; కొండాయపాళెం: మిట్టా శేషయ్య; కృష్ణంపల్లె: వి. సత్యనారాయణ; నేలటూరు: ఉప్పు గుంటరవిపి సుబ్బారాయుడు; పుల్లాయపల్లి: కంకాల నారాయణరెడ్డి; శకునాలపల్లి: కె. శేషయ్య; తిరుమలాపురం: ఉప్పుటూరి కాలయ్య; ఉదయగిరి: షేక్ గాజా ఇస్మాయిల్; వెంగళరావునగర్: గంటిగుంట

దారాయణరెడ్డి: గండిపాళెం: బండ్రెడ్డి గురవయ్య.

సీతారామపురం మండలం

అయ్యవారిపల్లి: ఎస్. కాలేషా; యూసుఫ్; బాలాయపల్లి: ఎం. వి. రెడ్డయ్య; బసినేనిపల్లి: వి. నాగరాజ్ సింహ; దివినాగంపల్లి: ఏజా. తిరుపతయ్య; దేవమ్మచెరువు: ఆర్. అబ్బిరెడ్డి; దేవరాజుసూరాయపల్లి: ఎం.వి.సుబ్బయ్య; దేవిసెట్టిపల్లి: యాగటి తిరుపయ్య; గుండుపల్లి: ఆర్.సి. నరసయ్య; మారంరెడ్డిపల్లి: కలిమెం సూర్య; నెమళ్ళదిన్నె: లక్ష్మీపోలు రాజయ్య; పబ్బులేటిపల్లి: ఎం. రామయ్య; కోవిలంపాడు పల్లి: పి. పోతయ్య; సీతారామపురం: పి. సి. అబ్దుల్ దరాజు; సింగారెడ్డిపల్లి: పి. వీరాస్వామి.

In the Court of the principal District Munsiff Adoni

O. S. No. 359/87

Between

Syndicate Bank, Adoni Represented by its Manager -Plaintiff

Boya Nallanna S/o. Beerappa, Hindu Major Resident of Alasandagutti Basarakodu (Post) Adoni (Tq)

2, A. Nagi Reddy S/o A. Narayana Reddy Alasandagutti Basarakodu (Post) Adoni (Tq) -Respondents

Please take notice that the above matter is posted before the Court of the prl. Dist, Munsif Adoni on 21-4-88. You are First and Second Defedants in the above suit. If you fails to appear on 21-4-88 at 10-30 A. M. in the person or by Advocate before the Court and the matter will be set exparty and decree will be passed

K. Viswanath Reddy
Advocate for Plaintiff
Adoni.

మైపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలియజేసిన పనుల కొరకు సీలువేసిన టెండర్లు అర్హులైన డీలర్లనుండి 20-4-88 తేదిన మధ్యాహ్నం 3 గం॥ వరకు తీసుకొనబడి 3.30 గం॥కు తెరువబడును.

1) కాంప్లెక్స్, ఫిలిప్స్ సూపర్ లైఫ్ బల్బులు, చోకులు, స్టార్టర్లు, ట్యూబులు వగైరా ధరావత్తు రు. 50/-లు

2) గొట్టపు బావులకు సంబంధించిన విడిభాగములు, రక్షిత మంచినీటి పథకము యొక్క విడిభాగములు సప్లయి చేయుట ధరావత్తు రు. 20/-లు

-నారపరెడ్డి జయరామరెడ్డి
సర్పంచ్

జమీన్ రైతు చందా

సంవత్సర చందా రూ. 50-00

ఆరు నెలలకు ,, 26-00

విద్యార్థులకు ఒక్కరూపాయి

నరసాపురం గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఇందుకూరుపేట మండలం నరసాపురం గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలియజేసిన పనులకొరకు సీలువేసిన టెండర్లు అర్హులైన డీలర్లనుండి 20-4-88 తేది మధ్యాహ్నం 3 గం॥ వరకు తీసుకొనబడి 3-30 గం॥కు తెరువబడును.

1) కాంప్లెక్స్, ఫిలిప్స్ సూపర్ లైఫ్ బల్బులు, చోకులు, స్టార్టర్లు, ట్యూబులు వగైరా ధరావత్తు రు. 50/-లు

2) గొట్టపు బావులకు సంబంధించిన విడిభాగములు సప్లయిచేయుట ధరావత్తు రు. 20/-లు

-బట్టిపాటి యానాదయ్యనాయుడు
సర్పంచ్

నెల్లూరు జిల్లా సబార్డినేట్ జడ్జి కోర్టులో

I. A. No. 807/87

O. S. No. 224/87

కె. ఆదిశేషయ్యశెట్టి మరియు ఏడుగురు ఇతరులు -పిటీషనర్స్

అయితా సుబ్బరాయుడు మరియు వగైరా -రెస్పాండెంట్స్

To

శ్రీమతి హొమ్మిన రాజరత్నం (22వ రెస్పాండెంట్) W/O. హొమ్మిన సుబ్రహ్మణ్యం, సంతపేట-నెల్లూరు

పై నంబరు పిటీషనులో టెంపరరి ఇంజంక్షన్ కోరుచూ పై కోర్టులో పిటిషనర్స్ దాఖలు పరచియున్న పిటీషను మీ నోటీసు నిమిత్తం 22-4-88 తేది వాయిదా వేయబడియున్నది. ఆ దినం ఉదయం 10-30 గం॥కు పై కోర్టులో మీరు నేరుగాగాని వకీలుద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకోవలెను లేనిచో మీ పరోక్షమున పిటీషను తీర్మానించబడును.

-పి. వి. రమణారెడ్డి
డి. విష్ణుప్రసాద్‌రెడ్డి
పిటిషనర్స్ తరపు అడ్వొకేట్సు

కాకుపల్లి బిట్-2 (మాదరాజుగూడూరు) పంచాయితీ

టెండరు ప్రకటన

నెల్లూరు రూరల్ మండలం కాకుపల్లి బిట్-2 పంచాయితీకి ఈ దిగువ వుదహరించిన వస్తువులు సరఫరాలు మె॥ సప్లయి చేయుటకు అర్హులైన డీలర్లనుండి టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండర్లు 21-4-88 తేది ఉదయం 8 గం॥ నుండి 10 గం॥ లోపు తీసుకొనబడి 11 గం॥కు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు రు. 60/-లు చెల్లించి మిగతావివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

1) 40 W. బల్బులు, హోల్డర్లు 1/18 వైరు మొ॥ ఎలక్ట్రికల్ సామానులు ధరావత్తు రు. 60/-లు

2) నీటిపంపు హెడ్స్ మొ॥ సామానులు సప్లయి ధరావత్తు రు. 60/-

-అత్తిపరపు వెంకటేశ్వరరెడ్డి
సర్పంచ్

జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

చిన్మయ శ్రీమతి దేవకీ పద్మావతి, డాక్టర్ సి. కోటేశ్వరమ్మ బహుమతులు పంచారు.

రిక్షావాళ్ళ అఘాయిత్యం

ఇటీవల గూడూరులో సినిమా చూసి వస్తున్న 18 ఏళ్ళ అమ్మాయిని ఇద్దరు రిక్షావాళ్లు అత్యాచారం చెయ్యబోయారట. సరసమ్మ అనే యువతి సినిమా నుంచి వస్తుండగా మార్కెట్ల వెంకట సుబ్బయ్య, రాఘవ అంకయ్య (ఇద్దరూ ఇరవై ఏళ్ళ కుర్రవాళ్ళు) ఆ యువతిని లాక్కెళ్ళారట. ఆ అమ్మాయి ఏట్లాగో ఆ దుర్మార్గుల చెరనుండి తప్పించుకుని పోలీసు స్టేషన్లో రిపోర్టు చేసిందట. గూడూరు ఎస్. ఐ. శ్రీ ఎం. సత్యనారాయణ ముద్దాయిలను అరెస్టు చేశారు.

బ్రాహ్మణక్రాక అయ్యవారి హఠాన్మరణం

బ్రాహ్మణక్రాక హైస్కూలు తెలుగు పండితుడు అక్కరాజు రామకృష్ణరావు (5?) ఇటీవలే హఠాన్మరణం చెందారు. విచిత్రమైనరావు. ఏమీలేదు; ప్రొద్దునే స్కూలుకు వచ్చారట. క్లాసులు కూడా తీసుకున్నారట. మధ్యాహ్నం మూడుగంటలప్పుడు కాలేజీ వరండాలో కూర్చున్నారట. ఏందోలే కూర్చున్నారు అనుకున్నారు. మరో పదినిమిషాల్లో కూర్చున్నవారు కూర్చున్నట్లే ప్రక్కకు ఒరిగిపోయారట. అంతే, ప్రాణాలుపోయాయట. వాసరాకర, ప్రాణంపోకడ తెలియదని అందుకే అంటారు.

గూడూరు పోస్టల్ క్రీడలు

అలసటపు బట్వాడాలు, అందని ఉత్తరాలతో ప్రజలను ఆటపట్టించే పోస్టల్ ఉద్యోగులు అప్పుడప్పుడూ ఆడుకూడా ఆటలాడుతుంటారు. గూడూరు పోస్టల్ ఉద్యోగుల క్రీడా పోటీలు, సాంస్కృతికోత్సవాలు మొన్న 3 తేదీ జరిగాయి. అసిస్టెంట్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎస్. బ్రహ్మానందం ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ సి. రాధాకృష్ణారెడ్డి సభకధ్యక్షత వహించారు.

శ్రీ కె. బాబిరావు (సూళ్ళూరుపేట) ఉత్తమ క్రీడాకారుడుగా, శ్రీమతి వై. భాగ్యలత ఉత్తమ క్రీడాకారిణిగా గెలుపొందారు. పునాది, వెంకటేశ నాటికలు, శ్రీకృష్ణదేవరాయ నాటకం ప్రదర్శించారు. రిటైర్డు పోస్టుమాస్టర్ శ్రీ ఎస్.ఎల్. నరసింహం ఏకపాత్రాభినయం, కుమారి వై. గ్రేస్ దయామణి నృత్యం ప్రదర్శించారు. గూడూరు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. వి. ఎల్. కాంతారావు స్వాగతించారు. శ్రీ ఎం. లోకనాథం నివేదిక చదివారు. విజేతలకు శ్రీ బ్రహ్మానందం బహుమతులిచ్చారు.

సత్యసాయి గురుకుల వార్షికోత్సవం

కావలిసత్యసాయిగురుకులవార్షికోత్సవం మొన్న 27తేదీ ముచ్చటగా జరిగింది. శ్రీ వి. కోటేశ్వరరావు అధ్యక్షించారు. అంతా ఏనిమిదేళ్ళలోపు పసిబిడ్డలు. ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు; పాటలు, పద్యాలు వినిపించారు. హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి దీపాల వసుంధరాదేవి, శ్రీ ఎస్. ఆర్. కుమార స్వామి ప్రసంగించారు. శ్రీమతి దొడ్ల సరళాదేవి పిల్లలకు బహుమతులిచ్చారు.

తుమ్మగుంట అయ్యప్ప "విష్ణు" దర్శనం

తుమ్మగుంటలో అయ్యప్పస్వామికి ఏప్రిల్ 14 తేది "విష్ణు" మహోత్సవంగా ప్రత్యేకపూజలు, అభిషేకాలు, దండనాలంకార దర్శనం వుంటాయట.

ఉపాధ్యక్షులు

(6 వ పేజీ తరువాయి)

ధ్యక్ష ఎన్నికను రెగలు రోగల మయం చేసింది. కత్తులు కటార్లుకూడా వీరవిహారం చేశాయి మండల కార్యాలయంలో. తమ వృత్తిలోని హుందాతనాన్ని పొలిటికల్ ప్రాక్టీసులోకూడా నిల్పుకునివుంటే ఎంత గౌరవంగా వుండేది! ఆత్మకూరును తన సామ్రాజ్యంగా భావించే ఆనం సంజీవరెడ్డిగారు, ఆత్మకూరు, ఎ. ఎస్. పేట తెలుగుదేశం తన్నుకపోతుంటే చూస్తూ కూర్చున్నారు. ఏమీ చేయలేక రాజమోహనరెడ్డి నయం. కష్టం అనుకున్న మర్రిపాడుతోపాటు దుత్తలూరును కూడా కాంగ్రెస్ హస్తగతంచేసి, తన సత్తా చూపించారు. వాక్ ఓవర్ అనుకున్న కావలి రూరల్ తెలుగుదేశం పెదక్కాని పోవడానికి కారణమేమిటో యానాదిరెడ్డిగారే చెప్పాలి. కొండాపురం, కలిగిరిలను మాత్రం ఆయన సాధించుకున్నారు. పంచాయతీరా, ఆప్ఫే టి అని సుఖం పట్టించుకునే ఎమ్మెల్యే పాపిరెడ్డిగారు ఢిల్లీనుంచి అదిపనిగా జలదంకికి వచ్చి ఓటువేసి, తెలుగుదేశాన్ని గెల్పించారు.

గూడూరు డివిజనులో నాయుడుపేట ఎన్నికను నల్లేరుమీద బండిలాగా నడిపించి, చదలవాడ కృష్ణమూర్తి తన ప్రతిభ చాటుకున్నారు. ఓజిలిని అదనంగా తెచ్చుకున్నది కాంగ్రెస్ ఇక్కడ. వల్లపరెడ్డి సోదరుల చిందిపోడు ఫలితంగా, కోట ముక్కాలరెడ్డిగారు తాను స్వతంత్రుడనని ప్రకటించుకున్నారు. లేకుంటే తెలుగుదేశం అకౌంటులోకి పోవాల్సిన గెలుపు అది! కిసయ్యసేన, తెలుగుదేశం వారులను పిల్లలనుచేసి, తాను పిల్లిగా మారి వరదపొందిన బెట్టిసు గుటకాయస్వాహా చేశారు చింతూరు సర్పంచ్ శ్రీ ఎల్. వెంకటరెడ్డి. పేరుకు దేశపే అయినా, మండలాధ్యక్షుడంటే ఎవరు ముఖం, పెదముఖంగా వుంటారట ఆయన.

దేశం ఏ పత్తనుండు పెట్టిందోగాని, పెళ్లకూరులో శ్రీ పెన్నేపల్లి మోహన కృష్ణ తెలుగురంగు వులుపుకుని పొరపాటు పని చేశారు.

ఉపాధ్యక్ష ఎన్నికలో ప్రధాన మండలాలకు సంబంధించిన స్థూల వార్తలివి. ఎన్నికల తర్వాత చిత్రాలు చాలా కొంగ ఏమిటంటే, ఆ వారిదే తెలుగుదేశానిదే విజయం అనుకోని ఒప్పుకోని పరిపాలనిద నిజమైనవ్యక్తి ముఖ్యలోని పరాభవాన్ని కుదరదంలేదు. 38 నుంచి 38 దాకా ఎవరికి తోచిన సంఖ్య వారు చెప్తున్నారు. కిసయ్యసేనతోనే వచ్చింది ఈ తంటా. కోవూరు, కొడవలూరులమాత్రం సేనలో లాగేసుకుంటే తెలుగుదేశం బలం ఖరారై, కాంగ్రెస్ 17, స్వతంత్రులు (కోట) ఒకరు అవుతారు. బిల్లకూరునుకూడా దండిపెంచెట్ల జాబితాలోకి చేర్చి కాంగ్రెస్‌కుంటే పడవేసేశారని ఆరోపిస్తున్నారు తెలుగుదేశం వారులు. అసలు దేశంవారులుగా గెల్చినవారిలో సగభాగం కిసయ్యసేనకు జారిపోయేవారేనని, అప్పుడు తమదే పెద్ద పార్టీ అవుతుందని కాంగ్రెస్ ధీమా.

Edited, Printed & Published by N. DolendraPrasad at the Zamin Ryot Press, Nellore-524 001